WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 61 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 3 మార్చి 2026 | వెల : 2-00



## ప్రవాసాంధ్రులను తక్షణం సురక్షితంగా తీసుకురావాలి

- 'ఏపీకి చెందిన వేలాదిమంది గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్నారు
- గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులను తక్షణం సురక్షితంగా తీసుకురావాలి
- యుద్ధం వల్ల అనిశ్చితి నెలకొనడంతో పాటు భద్రత కొరవడింది
- పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు వల్ల చాలామంది ఎక్కడికక్కడి చిక్కుకుపోయి ఇబ్బందులు పడుతున్నారు.
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి

2

## ప్రవాసాంధ్రులూ..
# ఆందోళన వద్దు



- అన్ని విధాలా అండగా ఉంటాం
- పలు దేశాల్లో చిక్కుకున్న వారు సురక్షితంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలి
- 'సౌదీ అరేబియా, యూఏఈ, ఖతర్ తదితర దేశాల్లో చిక్కుకుపోయిన వారితో మాట్లాడి తక్షణ సాయం అందించాలి
- సీఎం చంద్రబాబు

స్వర్ణసాగరం అమరావతి

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న ప్రవాసాంధ్రులు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వారు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా అన్ని ఏర్పాట్లూ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులు ఎవరూ ఆందోళన పడొద్దని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రవాసాంధ్రుల పరిస్థితిపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన.. ఆర్టీజీఎస్, ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్‌టీఎస్) అధికారులతో సమీక్షించారు. 'సౌదీ అరేబియా, యూఏఈ, ఖతర్ తదితర దేశాల్లో చిక్కుకుపోయిన వారితో మాట్లాడి - మిగతా2లో



భారత్‌కు 2.6 బిలియన్ డాలర్ల
## యురేనియం

- సోమవారం ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో మోదీ
- అరుదైన ఖనిజాల దిగుమతి.. భారత్, కెనడా మధ్య కుదిరిన ఒప్పందాలు
- త్వరలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఖరారు..
- ఇరుదేశాల ప్రధానులు నరేంద్ర మోదీ, మార్క్ కార్నీ భేటీ
- ద్వైపాక్షిక వార్షిక వాణిజ్యాన్ని నాలుగేళ్లలో 50 బిలియన్ డాలర్లకు చేర్చాలని నిర్ణయం

2

## ఇస్రో ప్రయోగాలకు మూడు నెలలు బ్రేక్!

- వరుసగా రెండు పీఎస్ఎల్వీ ప్రయోగాలు విఫలం
- రెండింటికీ మూడో దశలోనే లెత్తిన సాంకేతిక లోపం
- దీనిపై విచారణకు కమిటీ వేసిన కేంద్రం
- షార్‌లో విచారిస్తున్న కమిటీ






# భీకర యుద్ధం

### గల్ఫ్‌లోని చమురు శుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న ఇరాన్

- సౌదీలోని అతి పెద్ద కేంద్రంపై దాడి - తాత్కాలికంగా మూసివేత
- ఎల్ఎన్‌జీ ఉత్పత్తిని నిలిపేసిన ఖతార్ ఎనర్జీ
- నెతన్యాహు ఇంటిపై దాడి చేశాం: ఇరాన్
- తప్పుడు వార్తలు: ఇజ్రాయెల్
- గాయపడిన ఖమేనీ సతీమణి మృతి
- యుద్ధంలోకి మిలిటెంట్ గ్రూపులు
- చమురు నౌకపై దాడిలో భారతీయుడి మృతి
- ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తున్న అమెరికా, ఇజ్రాయెల్
- నతాంజ్ అణు కేంద్రంపై దాడి!
- భగ్గుమన్న చమురు ధరలు

స్వర్ణసాగరం దుబాయ్

అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రరూపం దాలుస్తోంది. మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తోంది. సోమవారం అనేక ప్రాంతాల్లో దాడులు కొనసాగాయి. ఇరాన్‌కు మద్దతుగా మిలిటెంట్ గ్రూపులూ రంగంలోకి దిగడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇరాన్ ఆయుధాగారాలను అమెరికా–ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంటుండగా.. గల్ఫ్ దేశాల్లోని చమురు శుద్ధి కేంద్రాలపై ఇరాన్ దాడులకు దిగుతోంది. హర్మూజ్ జల సంధిలో చమురు నౌకలపైనా ఇరాన్ దాడులకు దిగుతోంది. ఈ మార్గం మీదుగానే ప్రపంచానికి 20శాతం చమురు రవాణా అవుతోంది. ఈ దాడులవల్ల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు సంధికి ఇప్పట్లో అవకాశాలు కనిపించడం లేదు. చర్చలకు సిద్ధమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించినా ఇరాన్ ససేమిరా అంది. యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వేల మంది విమాన ప్రయాణికులు చిక్కుకుపోయారు. తాము ఇరాన్‌తోపాటు గల్ఫ్ దేశాలతో మాట్లాడుతున్నామని రష్యా వెల్లడించింది. చర్చలు జరుగుతుండగానే అమెరికా దాడులు చేయడం తమను అసంతృప్తికి గురిచేసిందని వ్యాఖ్యానించింది. యుద్ధంలో అమెరికాతో కలిసి పని చేసేందుకు సిద్ధమని ఫ్రాన్స్, జర్మనీ ప్రకటించాయి. తమ సైన్యాన్ని పంపించబోమని బ్రిటన్ వెల్లడించింది. ఇరాన్‌ను నిర్ణయాత్మకంగా దెబ్బ తీస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. ఖమేనీపై దాడి జరిగిన సందర్భంగా గాయపడిన - మిగతా5లో



బహ్రెయిన్, సౌదీ అరేబియాలపై దాడులు ఆ దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘిస్తున్నాయి. ఈ ప్రాంతంలో త్వరగా శాంతి, సుస్థిరతలు నెలకొనడం అత్యంత ప్రాధాన్య అంశమని మేము అంగీకరిస్తున్నాం.
'ఎక్స్'లో ప్రధాని మోదీ



పశ్చిమాసియాకు, అమెరికా ప్రజలకు ఇరాన్ తీవ్ర ముప్పుగా పరిణమించింది. పశ్చిమాసియాలో ఉగ్రవాదులకు నిధులను, ఆయుధాలను సరఫరా చేస్తోంది. ఇరాన్‌పై ఆపరేషన్‌లో ఒక విషయం స్పష్టం. ఆ దేశ క్షిపణి సామర్థ్యాన్ని, నౌకాదళాన్ని నాశనం చేయడం, అణ్వాయుధాలు తయారుచేయకుండా అడ్డుకోవడమే మా లక్ష్యం.
ట్రంప్

# భీకర యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

ఆయన భార్య మన్సూరీ ఖొజాస్తే బాఘెర్జాదే (79) మరణించారు. ఖమేనీని ఆమె 1964లో పెళ్లాడారు. వారికి ఆరుగురు పిల్లలున్నారు. ఆమె బయట ఎక్కువగా కనిపించేవారు కాదు. దాడిలో గాయపడినప్పటి నుంచి ఆమె కోమాలోనే ఉన్నారు.

**ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలే లక్ష్యం..**

ఇరాన్, ఆ దేశానికి మద్దతిస్తున్న మిలిటెంట్ గ్రూపులు.. ఇజ్రాయెల్, అరబ్ దేశాలపై సోమవారం దాడులు చేశాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై దాడి జరిగింది. దీంతో ఆ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ముందుగానే ఎంబసీని ఖాళీ చేయించడంతో ప్రాణ నష్టం జరగలేదని తెలిసింది. సౌదీ అరేబియాలోని దమ్మమ్‌లో ఉన్న ప్రపంచంలోనే అతి పెద్ద వాటిలో ఒకటైన రస్ తనూరా చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్లతో ఇరాన్ దాడి చేసింది. అయితే వాటిని అడ్డుకున్నామని సౌదీ రక్షణశాఖ వెల్లడించింది. కానీ ఆ ప్రాంతంలో నల్లని పొగ అలముకున్న వీడియోలు బయటకు వచ్చాయి. ప్రస్తుతానికి ఆ కేంద్రాన్ని తాత్కాలికంగా మూసి వేశారు. రస్ తనూరాలో రోజుకు 5 లక్షల బ్యారెళ్ల ముడి చమురును శుద్ధి చేస్తారు. ప్రపంచానికి దాదాపు 7శాతం చమురును ఈ కేంద్రం సరఫరా చేస్తుంది.

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మార్షల్ ఐలాండ్స్‌కు చెందిన చమురు రవాణా నౌక ఎంకేడీ వ్యోమ్‌ను బాంబుతో వచ్చిన డ్రోన్ బోట్‌తో ఇరాన్ పేల్చేసింది. ఈ ఘటనలో ఒకరు మరణించారు. చనిపోయిన వ్యక్తి భారతీయుడని ఒమన్ వెల్లడించింది. నౌకలోని మిగతా 21 మంది సిబ్బందిని రక్షించి మరో ఓడలోకి తరలించారు. వీరిలో 16 మంది భారతీయులు, నలుగురు బంగ్లాదేశీయులు, ఒక ఉక్రెయిన్ జాతీయుడున్నారు.

కువైట్‌లోని అహ్మదీ చమురు శుద్ధి కేంద్రం వైపునకు దూసుకొచ్చిన రెండు డ్రోన్లను సైన్యం కూల్చేసింది. అయితే ఆ శిథిలాలు పడి ఇద్దరు కార్మికులకు గాయాలయ్యాయి. తమ దేశంలోని పౌర కేంద్రాలనూ ఇరాన్ లక్ష్యంగా చేసుకుంటోందని కువైట్ ఆరోపించింది.

ఖతార్‌లోని మెసయీద్, రస్ లఫాన్‌లలోని విద్యుత్తు కేంద్రాలపై ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. మెసయీద్‌లో నీటి ట్యాంకు ధ్వంసమైంది. యుద్ధం కారణంగా తాము ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) ఉత్పత్తిని నిలిపేస్తున్నామని ఖతార్ ఎనర్జీ ప్రకటించింది. ఇది ప్రపంచం మొత్తానికి ఎల్ఎన్‌జీని సరఫరా చేస్తుంది. దీంతో ఐరోపాలో ఎల్ఎన్‌జీ ధరలు 50% పెరిగాయి. రెండు ఇరాన్ యుద్ధ విమానాలను కూల్చేశామని ఖతార్ ప్రకటించింది.

అమెరికా యుద్ధ విమానాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని ఇరాన్ ప్రకటించింది. వివరాలను వెల్లడించలేదు. దీనిపై అమెరికా సైన్యమూ స్పందించలేదు.

తమపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను అడ్డుకున్నామని యూఏఈ ప్రకటించింది. అబుధాబీపై ప్రయోగించిన వాటిలో కొన్ని పేలాయని, మరికొన్ని చోట్ల శిథిలాలు పడి మరణాలు సంభవించాయని వెల్లడించింది. దుబాయ్‌లోనూ పేలుడు శబ్దాలు వినిపించాయి.

ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోని విమానాశ్రయంలో అమెరికా బలగాలపై సోమవారం దాడులు చేశామని ఇరాన్ అనుకూల మిలిటెంట్ గ్రూపు షియాటీ మిలీషియా సరయా ఆలియా అల్-దామ్ వెల్లడించింది. ఇర్బిల్‌లోని అమెరికా స్థావరంపై ఆదివారం దాడులు చేశామని తెలిపింది. సైప్రస్‌లోని బ్రిటన్ స్థావరంపైనా దాడులు చేశామని వివరించింది. డ్రోన్ దాడి కారణంగా బ్రిటన్ వైమానిక స్థావరం స్వల్పంగా దెబ్బతిందని సైప్రస్ తెలిపింది.

లెబనాన్ నుంచి ఇజ్రాయెల్‌పైకి క్షిపణులను ప్రయోగించామని హెజ్‌బొల్లా వెల్లడించింది. వీటిలో ఒక ప్రొజెక్టైల్‌ను అడ్డుకున్నామని, మిగిలినవి ఖాళీ ప్రదేశాల్లో పడ్డాయని ఇజ్రాయెల్ తెలిపింది. ప్రతిగా తాము జరిపిన దాడుల్లో 31 మంది మరణించారని, 149 మంది గాయపడ్డారని వివరించింది. బీరుట్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

యుద్ధం మొదలైనప్పటి నుంచి తమ సైనికులు నలుగురు మరణించారని అమెరికా వెల్లడించింది. ఇజ్రాయెల్ ప్రధాని ఇల్లు/కార్యాలయం, ఎయిర్‌ఫోర్స్ కమాండర్ ప్రధాన కార్యాలయంపై దాడులు చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ప్రకటించింది. ఈ వార్తలను ఇజ్రాయెల్ ప్రభుత్వ వర్గాలు ఖండించాయి.

**ఇరాన్‌లో 555 మంది మృతి**

అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో 555 మంది మరణించారు. ఇరాన్‌లో మరణించిన వారిలో చైనా జాతీయుడు ఒకరు ఉన్నారు. ఇరాన్‌లోని 130 నగరాలపై దాడులు జరిగాయి. సోమవారం మధ్యాహ్నం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి.

ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రంపై ఆదివారం అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేశాయని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ ఇరాన్ రాయబారి రెజా నజాఫీ తెలిపారు. బీరుట్‌పై జరిపిన దాడిలో హెజ్‌బొల్లా నిఘా విభాగం అధిపతిగా పని చేస్తున్న కమాండర్ హుసేన్ మాక్లెడ్ మరణించాడు. దక్షిణ లెబనాన్, బీరుట్‌లలో ప్రజలు పాఠశాలల్లో తలదాచుకుంటున్నారు.

**ప్రతి దాడులు చేస్తాం: అరబ్ దేశాలు**

తమ దేశాల్లోని కీలక ప్రాంతాలపై ఇరాన్ దాడులు చేస్తోందని, ఇలాగే చేస్తే ప్రతి దాడులు చేస్తామని గల్ఫ్‌లోని అరబ్ దేశాలు హెచ్చరించాయి. అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్స్ యుద్ధ విమానాలు మూడింటిని పొరపాటున కువైట్ కూల్చేసింది. సోమవారం ఇరాన్ దాడులు చేస్తున్న సమయంలో ఆ దేశానికి చెందినవిగా పొరపడి వాటిపై గగనతల రక్షణ వ్యవస్థలతో దాడులు చేసింది. వాటిలోని ఆరుగురు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు.

**చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్**

అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిశగా తాము ఆలోచించడం లేదని ఆ దేశ భద్రతాధికారి అలీ లారిజానీ తెలిపారు. 'ఈ దాడులను మేం మొదలు పెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మార్కెట్లు కుదేలు.. చమురు ధరల పెరుగుదల యుద్ధంతో ప్రపంచ మార్కెట్లు కుదేలయ్యాయి. చమురు ధరలు భారీగా పెరిగాయి. పెట్రో ధరలు (ఫ్యూచర్స్) కొన్నిచోట్ల 42% పెరగ్గా, ఎల్ఎన్‌జీ ధరలు(ఫ్యూచర్స్) 50% వరకూ పెరిగాయి.

**తాత్కాలిక సారథిగా అరాఫీ**

సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఇరాన్ వెల్లడించింది. ప్రస్తుత కార్యకలాపాలకు అరాఫీ నాయకత్వం వహిస్తున్నారు. ఆయనకు అధ్యక్షుడు పెజెష్కియాన్, న్యాయాధిపతి ఘోలంహుసేన్ మోహ్‌సెని ఎజీ సహకరిస్తున్నారు.

**తెలంగాణభవన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు**

పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఇబ్బంది పడుతున్న తెలంగాణ ప్రజలను ఆదుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిల్లీలోని తెలంగాణభవన్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటుచేసింది. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ వాసులు అత్యవసర పరిస్థితుల్లో సాయం కోసం ఈ కంట్రోల్ రూంని సంప్రదించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సంక్షుభిత ప్రాంతాల్లో చిక్కుకున్న తెలంగాణ వాసులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. సాయం అవసరమైనవారు దిల్లీ కంట్రోల్ రూంలో వందన బరువా ం91 9871999044, సీహెచ్ చక్రవర్తి ం91 9958322143, జావేద్ హుస్సేన్ ం91 9910014749, రక్షిత్ నాయక్ ం91 9643723157లను సంప్రదించవచ్చని తెలిపింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**44 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు**

ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల్లో కొనసాగుతున్న దాడుల కారణంగా సోమవారం గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగించాల్సిన 44 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. దుబాయ్, బహ్రెయిన్, అబుధాబీ, కువైట్, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన 22 విమాన సర్వీసులు, హైదరాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 22 విమానాలు రద్దు చేసినట్లు శంషాబాద్ విమానాశ్రయం అధికారులు తెలిపారు. ఉదయం మస్కట్ నుంచి ప్రయాణికులతో శంషాబాద్‌కు చేరుకున్న ఓ విమాన సర్వీస్ తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు ప్రయాణికులతో మస్కట్‌కు వెళ్లింది.

# పేరుకే ఆదర్శ పాఠశాల కనీస వసతులకు కరువు

- పిచ్చి మొక్కలు విష సర్పాల మధ్య విద్యార్థుల విద్యాభ్యాసం
- ఆకతాయిలకు మందుబాబులకు అడ్డాగా శ్యామసుందరపురం ఆదర్శ పాఠశాల
- ఇటీవల 2 లక్షల రూపాయలతో మరుగుదొడ్లు అధ్వాన స్థితిలో నిర్మాణం
- పాఠశాల ఆవరణంలో పనిచేయని చేతి బోరు పంపు
- తూతు మంత్రాలుగా ఎంఈఓ సందర్శనలు
- హెడ్మాస్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనమే పాఠశాల స్థితిగతులు
- తప్పనిసరి పరిస్థితులల్లో తమ పిల్లలు బడికి పంపుతున్న తల్లిదండ్రులు

కోట స్వర్ణసాగరం మార్చి 2









కోట మండలం శ్యామసుందరపురం కాలనీలోని మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పేరుకే ఆదర్శ పాఠశాల అని పాఠశాలలో ఉండవలసిన కనీస వసతులు మౌలిక సదుపాయాలు కరువయ్యాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పాఠశాల ఆవరణం మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయి విష సర్పాలకు విషపు కీటకాలకు నివాసాలుగా మారి విద్యార్థులు ఆడుకోవడానికి కూడా ఆట స్థలం లేనటువంటి పరిస్థితి. సాయంత్రం నాలుగు గంటలు అయితే కాలనీలోని యువత చెడు వ్యసనాలకు బానిసలై మందు సిగరెట్లు పాన్ పరాక్ వంటి మాదకద్రవ్యాలను ఆదర్శ పాఠశాల ఆవరణంలోనే సేవిస్తూ మద్యం సీసాలను సైతం పాఠశాల ఆవరణంలోని పగల గొడుతున్న దుస్థితి ప్రతిరోజు చూస్తున్న నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న ఆదర్శ పాఠశాల హెడ్మాస్టర్. ఇటీవల రెండు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల ఆవరణంలో మరుగుదొడ్లను నిర్మించారు.అయితే నాసిరకం వస్తువులను వాడి తక్కువ ఖర్చుతో లాభాల మోజులో మరుగుదొడ్లను నిర్మించడం వలన నిర్మించిన కొద్ది రోజులకే అధ్వాన స్థితికి చేరుకున్నాయి. విద్యార్థినిలు కాల కృత్యాలకు వెళ్ళటకు కూడా ఇబ్బందికరంగా మారింది. పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు ఇతర పనులకు సౌకర్యార్థంగా ఉన్న చేతి నీటి పంపు మరమ్మతులకు గురైతే దానిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. సంబంధిత విద్యాశాఖ అధికారి అనేకసార్లు పాఠశాలలను తనిఖీ చేస్తున్నట్లు ఫోటోలు పెడుతున్న ఆ తనిఖీలు నామమాత్రపు తనిఖీలు తూతూ మంత్రాలుగా ఎంఈఓ తనిఖీలు ఉన్నాయని స్థానికులు విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. కనీసం పాఠశాల ముఖద్వారం మెయిన్ గేట్ వద్ద పిచ్చి చెట్లతో నిండిపోయి ఉన్నప్పటికీ ఆ చెట్లను దాటుకుంటూ హెడ్మాస్టర్ లోనికి ప్రవేశిస్తున్న ఆ పిచ్చి మొక్కలు చిన్నపాటి ముళ్లపొదలు కూడా హెడ్మాస్టర్‌కి కనిపించకపోవడం ప్రజలకు ఆశ్చర్యాన్ని గురిచేస్తున్నాయి. శ్యామసుందరపురం కాలనీ మొత్తం రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు ఉండడంతో వారు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిపించే స్తోమత లేక తప్పనిసరి పరిస్థితులలో ఈ ఆదర్శ పాఠశాలకు పంపుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి పాఠశాల ఆవరణంలో ఉన్నటువంటి పిచ్చి చెట్లను కలుపు మొక్కలను తొలగించి విద్యార్థులను విష సర్పాల బారి నుండి రక్షించాలని,వసతులను కల్పించి ఆకతాయిలు,మందుబాబుల ఆగడాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇస్రో ప్రయోగాలకు మూడు నెలలు బ్రేక్!



సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపొందించిన పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగాల్లో..ఒకే రకమైన సాంకేతిక లోపంతో రెండు ప్రయోగాలు విఫలం కావడంతో 3 నెలల పాటు ప్రయోగాలకు ఇస్రో బ్రేక్ వేసింది. గతేడాది మే నెలలో పీఎస్ఎల్వీ సీ61, ఈ ఏడాది జనవరిలో పీఎస్ఎల్వీ సీ62 రాకెట్‌లు విఫలమైన తరువాత మళ్లీ ప్రయోగాల జోలికి పోలేదు. ఈ రెండు రాకెట్లు ఒకే తరహా సాంకేతికపరమైన లోపంతో విఫలమయ్యాయి. పీఎస్ఎల్వీ సీ61 ప్రయోగం విఫలమైనప్పుడు శాస్త్రవేత్తలు ఏమరుపాటుగానే ఉండిపోయారు. అదే తరహాలోనే మరో ప్రయోగం కూడా విఫలం కావడంతో కేంద్రం తీవ్రంగా పరిగణించి విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల శ్రీహరికోటలో విచారణ జరిపింది. రెండు రాకెట్లకు మూడో దశలోనే సాంకేతిక లోపం తలెత్తింది. మూడో దశ అంటే ఘన ఇంధన దశ. ఘన ఇంధన మోటార్‌లు షార్ కేంద్రంలోనే తయారు చేస్తారు. అందుకే ఈ కమిటీ సాలిడ్ మోటార్ దశలోనే ఎందుకు ఇబ్బంది వచి?చందనే దానిపై తనిఖీలు చేపట్టి దానికి సంబ్యధించిన ఇంజినీర్లను విచారించింది. ఇలా అన్ని సెంటర్లకు కమిటీ వెళ్లి విచారిస్తుంది. దీంతో 3 నెలల పాటు ప్రయోగాలు ఉండకపోవచ్చునని షార్ వర్గాల సమాచారం. దీంతో ఈ ఏడాది అనుకున్న గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రయోగాలు కూడా ఆలస్యమయ్యే అవకాశముంది. చంద్రయాన్--4 ప్రయోగం కూడా కొంత ఆలస్యం కావచ్చునే చర్చ ఇస్రో వర్గాల్లో నడుస్తోంది.

## భారత్‌కు 2.6 బిలియన్ డాలర్ల యురేనియం

న్యూఢిల్లీ

యురేనియం, అరుదైన ఖనిజాల సరఫరా విషయంలో భారత్, కెనడా మధ్య కీలకమైన అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదిరాయి. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని త్వరలోనే ఖరారు చేసుకోవాలని ఇరుదేశాలు నిర్ణయానికొచ్చాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సంబంధాల్లో పురోగతిపై విస్తృతంగా చర్చించారు. రాబోయే రోజుల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ద్వైపాక్షిక వార్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా నూతన ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశారు. రక్షణ, క్రిటికల్ టెక్నాలజీ, చిన్న, మధ్య తరహా అణు రియాక్టర్లు, విద్య, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మోదీ, మార్క్ కార్నీ తీర్మానించారు. కెనడా ప్రధానితో భేటీ అనంతరం మోదీ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్, కెనడా సంబంధాలు ఇప్పుడు నూతన శక్తి, పరస్పర విశ్వాసం, సానుకూలతను సంతరించుకున్నాయని ఉద్ఘాటించారు. యురేనియం ఒప్పందంలో భాగంగా భారత అణు ఇంధన రంగానికి కెనడా సహకారం అందించబోతోంది. 2.6 బిలియన్ డాలర్ల విలువైన యురేనియం సరఫరా చేయనుంది.

**సంప్రదింపులు, దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలి**

ఉగ్రవాదం, తీవ్రవాదం, హింసాత్మక భావజాలం కేవలం భారత్, కెనడాలకే కాకుండా భూగోళంపై మొత్తం మానవాళికి ముప్పుగా మారాయని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రెండు దేశాలదీ ఒక్కటే మాట అని వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదంతోపాటు రాడికలైజేషన్‌పై పోరాటంలో భారత్, కెనడా మధ్య సహకారం ప్రపంచ శాంతి, స్థిరత్వానికి అత్యంత కీలకమని అన్నారు. కెనడాపై దాడులు, పశ్చిమాసియాలో తాజా పరిణామాలు, అక్కడి ప్రజల భద్రతకు సవాళ్లు ఎదురవుతుండడంపై మోదీ, మార్క్ కార్నీ చర్చించారు. అభిప్రాయాలు పంచుకున్నారు. వివాదాలు, ఘర్షణలను సంప్రదింపులు, దౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలని మోదీ సూచించారు. అలాంటి ప్రయత్నాలకు తమ మద్దతు కచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు. పశ్చిమాసియా పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అక్కడ భారతీయులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారి భద్రత కోసం ఆయా దేశాలతో కలిసి పని చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు బలహీన పడుతున్న నేపథ్యంలో భారత్‌తో వాణిజ్యానికి కెనడా అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా తమ ఇరుదేశాల వాణిజ్య సంబంధాలను మరింత విస్తృతపర్చుకోవాలని ప్రధాని మోదీ, మార్క్ కార్నీ నిర్ణయించుకున్నారు.

**భారత్‌లో కెనడా వర్సిటీ క్యాంపస్‌లు**

ద్వైపాక్షిక వార్షిక వాణిజ్యాన్ని మరో నాలుగేళ్లలో 50 బిలియన్ డాలర్లకు చేర్చడమే తమ ధ్యేయమని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. భారత్, కెనడా మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని త్వరలోనే ఖరారు చేస్తామని, దీనివల్ల రెండు దేశాల్లో నూతన పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కెనడా పెన్షన్ నిధి నుంచి భారత్‌లో 100 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టారని, మనదేశ ప్రగతి చరిత్ర పట్ల కెనడాకు ఉన్న బలమైన విశ్వాసానికి ఇదొక నిదర్శనమని స్పష్టం చేశారు. భారత్, కెనడాల మధ్య ప్రస్తుతం వార్షిక వాణిజ్యం 13 బిలియన్ డాలర్లుగా ఉంది. కెనడా నుంచి అరుదైన ఖనిజాలు దిగుమతి చేసుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. తద్వారా సప్లై చైన్స్ బలోపేతం అవుతాయన్నారు. ఇంధన రంగంలో 'తదుపరి తరం భాగస్వామ్యం' నిరి?మంచుకుంటున్నామని చెప్పారు. హైడ్రోకార్బన్లు సహా పునరుత్పాధక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ స్టోరేజీపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నామని వివరించారు. దీర్ఘకాలంలో యురేనియం కోసం కెనడాలో చరిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నామని మోదీ హర్షం వ్యక్తం చేశారు. రక్షణ రంగంలో భారత్, కెనడాల మధ్య సహకారం నానాటికీ పెరుగుతుండడం రెండు దేశాల లోతైన మైత్రికి, పరస్పర విశ్వాసానికి ప్రతీక అని వివరించారు. కెనడా యూనివర్సిటీల క్యాంపస్‌లు మన దేశంలో ఏర్పాటు కాబోతున్నాయని తెలియజేశారు. విద్యా రంగంలో ఇరుదేశాలు పరస్పరం సహకరించుకుంటాయని స్పష్టం చేశారు. కీలక రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకోవాలన్నదే తమలక్ష్యమని మార్క్ కార్నీ తేలి?చచెప్పారు. ఇరుదేశాలు లబ్ధి పొందేలా కలిసి పని చేస్తామన్నారు. యురేనియం ఒప్పందాన్ని భారత్, కెనడాల స్నేహానికి ప్రతీకగా అభివరి?ణంచారు.

**సంస్కరణలు, సులభతర వాణిజ్యానికి పెద్దపీట: మోదీ**


భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. దేశీయంగా వినియోగం పెరుగుతుండడం, భారీగా పెట్టుబడులు వస్తుండడం, డిజిటల్ ఎకానమీ వంటివి ఇందుకు దోహదం చేస్తున్నాయని తెలిపారు. సోమవారం ఇండియా--కెనడా సీఈఓ ఫోరమ్ సదస్సులో ఆయన ప్రసంగించారు. సంస్కరణలతోపాటు సులభతర వాణిజ్యానికి పెద్దపీట వేస్తున్నామని, ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా పరుగులు తీయడం తథ్యమని స్పష్టం చేశారు. కెనడాతో కలిసి త్వరలోనే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(సీఏపీఏ) కుదుర్చుకుంటామని వెల్లడించారు. ఈ సదస్సులో భారత్, కెనడా వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

# వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం, ప్రతి సంవత్సరం మార్చి 3న నిర్వహించబడుతోంది. అంతరించిపోతున్న అడవి జాతుల సంరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2013, మార్చి 3 నుండి 14 వరకు బ్యాంకాక్‌లో జరిగిన జనరల్ అసెంబ్లీ16వ సమా వేశంలో ప్రపంచ అడవి జంతుజాలం, వృక్షజాలం గురించి వేడుకలు జరుపుకునేందుకు, అవగాహన పెంచడానికి మార్చి 3 ను ప్రపంచ వన్యప్రాణి దినోత్స వంగా పేర్కొనడం జరిగింది.2013, డిసెంబరు 20న జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ దాని 68వ సెషన్ తీర్మానంలో, మార్చి 3న ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవాన్ని ప్రకటించింది. వన్యప్రాణుల అంతర్గత విలువను, పర్యావరణ, జన్యు, సామాజిక, ఆర్థిక, శాస్త్రీయ, విద్యా, సాంస్కృతిక, వినోద అభివృద్ధికి, మానవ శ్రేయస్సు కోసం వివిధ కార్యక్రమాలు చేయాలని తీర్మానించింది. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థక మవుతున్న నేపథ్యంలో.. వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ ఏటా అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యా ల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలా పాలు నిర్వహిస్తుం డటం కూడా వన్యప్రాణుల మనుగడుకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించ డానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతం గల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. భారత దేశంలో వన్యప్రాణి సంరక్షణ కోసం 1972లో చట్టం ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు, ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. వేటగాళ్ల చేతిలో చిరుతల బలైపో తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకు పైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడు వేలకు పడిపోయిం దంటే.. అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంభించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకు ముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడు కున్న పని. కచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891 పులులు ఉండగా వాటిలో 2226 మన దేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. ారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాలలోకి, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియజేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతో పాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్ర మాలు నిర్వహిస్తారు.



# మానవత్వానికి ప్రతీక హోలీ

ప్రతి సంవత్సరం ఫాల్గున శుద్ధ పౌర్ణమి రోజు హోలీ పండుగ జరుపుకుంటాం. పురాణ కథలతో పాటు హోలీ పండుగ వెనుక మరో పరమార్థం ఉంది. హోలీ పండుగను వసంత ఋతువు గమనంగా ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఇది చలికాలం వెళ్ళి ఎండాకాలం రంభానికి నాంది ప్రస్తావన వంటిది. ఇలా ఒక ఋతువు వెళ్ళి మరో ఋతువు వచ్చే సమయంలో ముఖ్యంగా శీతాకాలం 'చలి' వెళ్లిపోయి ఎండాకాలం 'వేడి' వచ్చే సమయంలో ఉష్ణోగ్రతల తేడా వల్ల చర్మం చిట్లుతుంది. రంగులు ఆ చిట్లటం వల్ల కలిగే చికాకును తగ్గిస్తాయి. ఈ పండుగని సత్యయుగం నుంచి జరుపుకుంటున్నట్లుగా హిందూ పురాణాలతో వివరించం డింది. హోలీ అంటే అగ్ని. అగ్నిచే పునీతమైనది అని అర్థం చెబుతారు. హోలీని హోలికా పౌర్ణిమగా కూడా పిలుస్తారు. ఇంకా హోలీ, కాముని పున్నమి. డోలికోత్సవముగా దేశ వ్యాప్తంగా ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటారు. హోలీ పండుగ జరుపుకోవడానికి గల కారణాలు విభిన్న గాథలు ప్రచారంలో ఉన్నాయి. ఉత్తర భారతంలో ప్రధాన ఆహార ధాన్యమైన గోధుమలు కోతకు వచ్చే తరుణం. ఆ కోతల కోలాహలమే హోలీ అయిందని కొందరి అభిప్రాయం. దేశమంతా మార్చి 3న హోలీ వేడుకలు. పండుగను శ్రీకృష్ణుడు పెరిగి ప్రాంతాలై బృందావనంలో 16 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. శ్రీ కృష్ణుడు గోపికలతో తన చేష్టల దావరా పండుగగా ప్రసిద్ధికెక్కేలా చేశాడని నమ్ముతారు. కృష్ణుడు తన తల్లితో అతనికి నల్లని శరీర రంగు రాధ శీరం రంగు మధ్య వ్యత్యాసం గురించి, ఫిర్యాదు చేశాడని అంటారు. కృష్ణుడి తల్లి రాధా ముఖానికి రంగు పూయాలని నిర్ణయించిందని చెబుతారు. అధికారికంగా ఈ ఉత్సవాలు వసంత ఋతువులో అంటే ప్రేమ వికసించే మాసంలో జరుపుకుంటారు. పూర్వం రోజుల్లో ఈ పండుగనాడు రకరకాల పూవులను ఒకరిపై ఒకరు చల్లకుంటూ వారి సంతోషాన్ని పంచుకొనే వారుట. కాని రానురాను పూవుల స్థానంలో రకరకాల రంగులు వచ్చాయి. ఈ రంగులను నీళ్లలో కలిపి ఒకరిపై ఒకరు రంగులను ఇలా చల్లుకోవడం వల్ల ప్రేమతో పాటు సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని భావిస్తారు. వంగ దేశంలో డోలోత్సవాన్ని జరుపుకుంటారు. శ్రీకృష్ణునితో కలిసి గోపికలు ఆనాడు బృందావనంలో పూవులతో రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లుగా భావించి ఈ హోలీ పండుగనాడు శ్రీకృష్ణుడిని రాధను ఊయలలో పెట్టి ఢోలోత్సవాన్ని చేస్తారు. హోలీకా దహనం రాఓస రాజు హిరణ్య కశపుడు విష్ణు భక్తుడైన తన కుమారుడు ప్రహ్లాదుణ్ణి చంపాలపని అనుకుంటాడు. ఒకరోజు హిరణ్య కశపుడు తన సోదరి హోలికను పిలుస్తారు. ఆమెకున్న వరంతో ప్రహ్లాదుణ్ణి మంటలకు ఆహుతి చేయమని పూరమాయిస్తాడు. ఆ హోలిక తన సోదరుల్లోని కోరిక తీర్చడానికి ప్రహ్లాదుణ్ణి తన ఒడిలో కూర్చోబెట్టుకుని మంటలో దూకుతుంది. కానీ విష్ణుమాయ వల్ల హోలిక ఆ మంటలో కాలి బుడిదై పోతుంది. ప్రహ్లాదుడు మాత్రం సజీవుడై నిలుస్తాడు.

హోలిక దహనమైన రోజు కనుక హోలీ పండుగను చేసుకుంటారు. ఇది ప్రధానంగా చేప్పె కథ. హరోకథ కృతాయుగంలో రఘునాథుడు అనే సూర్యవంశపు మహారాజు ఉండేవాడు అతను జనరంజకంగా రాజ్యపాలన చేస్తూ ఉండగా కొందరు ప్రజలు వచ్చి హోలిక అనే రాక్షసి వచ్చి పిల్లలను బాధిస్తోందని మొరపెట్టుకున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న నారద మహర్షి "మహారాజా హోలిక అనే రాక్షసి ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజు పూజించాలి. అలా పూజించిన వారి పిల్లలను ఆ రాక్షసి ఏమీ చేయదు. కనుక రాజ్యంలో అందరిని వచ్చే ఫాల్గుణ పౌర్ణమి నాడు హోలికను పూజించమని ఆదేశించండి అని బాధలు తొలగిపోతాయి అన్నాడు. రాజ్యంలోని ప్రజలందరూ ఫాల్గుణ పూర్ణిమ రాత్రి బిడ్డలను ఇంటిలోనే ఉంచి హోలికకు పూజలు చేయాలని మహారాజు దేశించాడు. పగటి పూట జూచ చేసిన వారికి దుఃఖములు కలుగుతాయి. కనుక హోలికకు రాత్రే పూజలు చేయాలి. అలా ఈ హోలీ హోలిక పూజ వాడుకలోకి వచ్చిందని అంటారు. ఈ హోలిక ప్రహ్లాదుడిని చంపాలని అగ్నిలోకి ప్రవేశించి మాడిభగస్మం అయిందని అందువలన పిల్లల రక్షణకొరకు ఆమెను పూజించడం ఆచారంగా మారిందని పెద్దలు చెప్తారు. అలాగే హోలిక దహనానికి సంకేతంగా సంప్రదాయ భోగిమంటలను నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో రాక్షసుల పరాక్రమం హోలిక దహనంతో అంతమయిందని దీని అర్థం. వివిధ ప్రాంతాల్లో హోలీ వేడుకలు సాధారణంగా హోలీ అంటే రంగులు జల్లుకునే పండుగ అనే భావిస్తాము. కానీ మన దేశంలోని ఇతర రాష్ట్రాలలో దేవాలయాలలోనూ హోలీ పంగుగను నిర్వహిస్తారు. అలాగే కొనిన ప్రాంతాల్లో హోలీని అత్యంత వేడుకగా భిన్నంగా జరుపుకుంటారు. మన తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే హోలీ పండుగకు పూర్తి భిన్నంగా వేడుకలుజరుపుకునే ప్రదేశాలు వి కామదహనం హోలీ పుట్టుక వివరాల గురించి వేరొక కథ ఉంది. ఈ కథ ప్రేమ దేవుడైన కామదేవుడ గురించి తెలుపుతుంది. పార్వతి శివుని పెళ్లి చేసుకోవడానికి అతనిపై పూల బానం వదిలిన కామదేవుని శరీరానిన శివుడు నాశనం చేశాడు. తరువాత శివుడు తన త్రినేత్రాన్ని తెరిచి కామదేవుని శరారానిన బూడిద చేశాడు. శివుడు కామదేవుడిని మళ్లీ బతికిస్తాడు. కాని భౌతిక కాయం కంటే నిజమైన ఉగ్రేదపూరిత ప్రేమ ఆధ్యాత్మికతను తెలియజేసే మానసిక ప్రతిరూపంగా మాత్రమే బ్రతికిస్తాడు. ఈ సంఘటన వలన హోలీ రోజున భోగిమంటలు వేసి ఘనంగా జరుపుకుంటారు.

**సంప్రదాయ వేడుకలు:**

(మధుర-బృందావన్) కృష్ణుడు పుట్టిన మధురలోనూ చిన్న తనమంత గడిపిన బృందావనం లోనూ హోలీ పండుగ 40 రోజులు ముందు వసంత పంచమి నుంచి వేడుకలు జరుపుతారు. బృందావనంలోని బంకే బిహారీ ఆలయంలో వారం రోజులు ముందుగా మధురకు ఊరేగింపుగా తీసుకు వెళతారు. ఇది విశ్రామ్ ఘాట్ నుంచి ప్రారంభమవుతుంది. హోలీ గేట్ సమీపంలో పూర్తి అవుతుంది. హోలీ రోజు 7గంటలకు మధురలోని ద్వారకాదీష్ టెంపుల్ లో రంగులు వేయడంతో వేడుకలు ప్రారంభ మవుతాయి. పాటలు పాడుతూ భజనలు చేస్తారు. ఆ తర్వాత విశ్రామ్ ఘాట్ దగ్గర రంగులు జల్లుకుంటారు. ఏనుగులతో హోలీ (జైపూర్) ప్రతి సంవత్సరం ఇక్కడ హోలీని ఏనుగుల పండుగగా నిర్వహిస్తారు. ఏనుగులను అందంగా రంగురంగులతో వస్తాయి. ఆభరణాలతో అలంకరిస్తారు. ఏనుగులకు అందాల పోటీలను నిర్వహిస్తారు. జానపద నృత్యాలు చేస్తారు. ఒక పక్క ఏనుగులు మరో పక్క స్థానికులు, విదేశీయులు ఉండి టగ్ ఆఫ్ వార్ ను ఆడుతారు. ఓ సరదా ఉత్సవంగా ఈ పండుగను జరుపుకుంటారు. అయితే యానిమల్ రైట్స్ గ్రూప్ వారు అభ్యంతరం చెప్పడంతో 2012 నుంచి ఈ ఉత్సవాలను ఏనుగులలో కొంత తగ్గింది. మ్యూజికల్ హోలీ (ఢిల్లీ) ఢిల్లీలో హోలి పండుగ రౌడీల వ్యవహారంగా ఉంటుంది. ముఖ్యంగా పహర్గంజ్ సమీపంలో ఆ రోజు పిల్లలు పెద్దలు ఎవరు బయట అడుగుపెట్టినా రంగులతో ముంచెత్తుతారు. ఇక్కడ 40మందికి పైగా భారతీయులు ఇంటర్నేషనల్ ప్రదర్శన కారులు నాలుగు భాగాలుగా విడిపోయి హానికరం కాని రంగులన పంచిపెడుతూ ఉంటారు. అలాగే లస్సీ స్వీట్ ఫుడ్ ను కూడా అందిస్తారు. కశ్మీర్ సైనికుల పహారాలో తుపాకుల చప్పుళ్ళతో ఉద్రిక్తంగా ఉండే అందాల కశ్మీర్ లో సైనికులతో సహా అందరూ హోలీ రంగు నీటిని ఒకరి మీద మరొకరు చల్లుకుంటారు. ఈ వేడుకలను చూడడానికి పర్యాటకులు కూడా అధికంగా వస్తారు. ఈ వేడుకలకు వెళ్లే వారి కోసం ఆయా ప్రాంతాలలోని టూరిజం వారు ప్రత్యేక సదుపాయాలను కూడా అందిస్తున్నారు. మీరు కూడా ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం హోలీకి అయినా పిల్లలతో సరదాగా ట్రిప్ కు ప్లాన్ చేసుకోండి.

లాథ్ మర్ హోలీ (హర్యానా) హర్యాణాలో దాదాపు ఇలాగే హోలీని జరుపుకుంటారు. దాని పేరు 'కరోర్ మార్' హోలీ క్కడ వదినలు, మరదళ్లు బావ లేదా మరిదిని బాగ కొడతారు. ఇది ఇక్కడి ప్రత్యేకత సంవత్సరమంతా వారు తమ మీద వేసిన జోకులను సెటైర్లకూ టీజింగులకు ఆ రోజు కసితీర్చు కుంటారన్న మాట. ఇది కేవలం కుటుంబమంతా తమ విభేదాలను మర్చిపోయి కలిసిమెలిసి జీవించడానికి చేసుకునే పండుగ అని, ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయమని వారు చెబుతారు. ఇక్కడ ఇంకో విశేషం ఏమిటంటే లాల్ మార్ హోలీలా ఇక్కడ మగవారుడోలు తెచ్చుకోరు ఆడవారు కూడా కేవలం దెబ్బలు తగలకుండా కొట్టాలి అనుకోరు చేతికి ఏది దొరికితే దాంతో కొడతారు. మంగవారు కూడా అలాగే ఏది దొరికితే దాన్ని అడ్డుపెట్టుకోవచ్చు స్తంభాలు గోడలు తలుపులు, బీరువాలు ఇలా ఏదో ఒక ప్రదేశాన్ని చాటుగా చేసుకొని తప్పించుకోవచ్చు. లేదా ఆడవారి చేతితో తన్నులు తిన్నవచ్చు. సాంస్కృతిక హోలీ (శాంతినికేతన్-వెస్ట్ బెంగాల్) జసంత్ ఉత్సవ్ (స్ప్రింగ్ ఫెస్టివల్)ను బెంగాలీ ప్రముఖ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్ లో మొదలు పెట్టారు దానికి ప్రభావితులైన విశ్వవిఖ్యాత యూనివర్సిటీ విద్యార్థులు అప్పటి నుంచి పూలతోనూ రంగులతోనూ హోలీని జరుపుకోవడం మొదలు పెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. రవీంద్రుని పాటలు పాడుతూ డాన్సులు చేస్తారు. బసంత్ ఉత్సవ్ బెంగాలీ చరిత్ర సంస్కృతిలో ఒక భాగంగా వెలుగొందుతోంది. ఇక్కడ జరిపే ఈ ఉత్సవ వేడుకలు అనేక మందిని దేశీ టూరిస్టులకు కూడా ఆకర్షించింది.

**జానపద హోలీ (పురూలియా, వెస్ట్ బెంగాల్):**

వెస్ట్ బెంగాల్ లో బసంత్ ఉత్సవ్ ను మూడు రోజులు చేస్తారు. జానపద పండుగగా వేడుకలు జరుపుకుంటారు. స్థానిక ప్రజలు రకరకాల జానపద పాటలు పాడుతూ డాన్సులు చేస్తారు. ఇందులో చేసే నృత్యం దర్చరీఝుమూరే. నటువా నృత్యం ప్రధానమైనవి. పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి ప్రత్యేకమైన బేల్ సంగీతకారులు పాటలు ఉంటాయి. గ్రామస్తులు తమను తాము నిలబెట్టుకోవడానికి సహాయపడే మార్గంగా ఈ వేడుకను నిర్వహిస్తారు. ఈ ప్రాంతానికి వెళ్ళడానికి కలకత్తాలో రైలు ఎక్కితే 5-6గంటలు పడుతుంది. రోడుడ రవాణా వాహనాలు కూడా ఉంటాయి. ఈ ఉత్సవాలను చూడడానికి పర్యాటకులు కూడా వస్తారు. వారు మూడు రోజులు ఉండడానికి టెంట్లను ఫోర్టబుల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఉత్సవాలు జరుగుతాయి.

**యోధుల హోలీ (వారియర్ హోలీ ఆనంద్ పూర్ సాహెబ్ పంజాబ్)**

ఇక్కడ సిక్కుల గురువు గోబింద్ సింగ్ 1701 సంవత్సరంలో హోలీ ఉత్సవాలను నిర్వహించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను 'హోలా మొహల్లా' అని పిలుస్తారు. అయితే ఈ ఉత్సవాలు మిగిలిన ప్రదేశాలకు భిన్నంగా జరుగుతాయి. ఒకరిపై ఒకరు రంగులు వేసుకోరు. ఇక్కడ ప్రజలు చురుకుదనం శారీరక దారుఢ్య ప్రదర్శనలు జరుగుతాయి. కుస్తీ యుద్ధకళలు, కతితపోరాటాలు, సైనిక వ్యాయామాలు తలపాగ చుట్టుకునే విన్యాసాలు నిర్వహిస్తారు.

**రాయల్ హోలీ (ఉదయ్ పూర్)**

దుష్ట సంహారానికి చిహ్నంగా ఇక్కడ హోలీకా దహన్ డారుతో జరుపుకుంటారు. సంప్రదాయంగా వస్తున్న ఈ పండుగ రోజు మంటలు వేస్తారు. ఈ వేడుకల్లో ఉదయ్ పూర్ మేహర్ రాచరిక కుటుంబ సభ్యులు పాల్గొంటారు. ఈ ఉత్సవాలను రాజభవనం నుండి మానేక్ చెక్ వరకు సిటీ ప్యాలెస్లోనూ నిర్వహిస్తారు. దీనిలో రాయల్ బ్యాండ్ వాయిస్తారు. గుర్రాలు కూడా పాల్గొంటాయి. తరువాత సంప్రదాయ ప్రకారం పవిత్రమైన అగ్నిని వెలిగిసాతరు. హోలిక దిష్టిబొమ్మను దహనం చేస్తారు.

మురికి వాడల పిల్లలతో కలిసి హోలీ (ముంబై) ధరియ ముంబైలోని అతిపెద్ద మురికి వాడ క్కడ ప్రజలు అన్ని మరికి వాడల్లా నిరుత్సాహంగా దరు. ముఖ్యంగా హోలీ ఇక్కడ అత్యంత ఆకర్షణీయంగా జరుపుకుంటారు. స్థానికులు వీరితో కలిసి ఒక సురక్షితమైన, స్నేహపూరిత వాతావరణంతో హోలీ జరుపు కుంటారు. దక్షిణ భారతంలో హోలీ (హంపి) దక్షిణ భారతంలో కొనిన ప్రాంతాల్లో హోలీ చాలా బాగా జరుపుకుంటారు. అయితే హోలీ ప్రధానంగా ఉత్తర భారతీయ ఉత్సవంగా వారు భావించడంతో కొన్ని ప్రాంతాల వారు జరుపుకోరు. దీనికి కారణం మతపరమైన అంశాలు, ఆలయ ఆధారాలపై వారు దృష్టి కేంద్రీకరిస్తారు. అయితే కర్ణాటకలోని హంపి దీనికి మినహాయింపు. ఇక్కడ ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ పట్టణం మొత్తం హోలీ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు విజయనగర సామ్రాజయ్య చిహ్నలను బొమ్మలుగా చేయడం నృత్యాలు చేయడం రంగులు పూసుకోవడం స్వీట్స్ పంచుకోవడం చేస్తుంటారు. విదేశీ పర్యాటకులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని ఆనందిస్తారు. ఆ తరువాత అందరూ ఊరేగింపుగా రివర్ వరకు వెళ్ళి స్నానం చేసి రంగులను శుభ్రం చేసుకుంటారు.

**ఒరిస్సా...**

ఒరిస్సాలోని జగన్నాథ పూరీ ఆలయాలలో కృష్ణుడు రాధా విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఆ తర్వాత వేడుకలు ప్రారంభిస్తారు.

**గుజరాత్...**

గుజరాత్ లో పండుగను అత్యంత ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా మంటలు వేసి దాని చుట్టూ చేరి నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ఆనందిస్తారు. అందరూ పెద్ద మైదానం లాంటి ప్రదేశం వద్ద గుమిగూడి సామూహికంగా కూడా మంటలు వేసాతరు. ఈ మంటల్లో ఇంటోల ఉన్న పాత చెక్క సామాన్లు తీసుకువచ్చి వేస్తారు.

**మహారాష్ట్ర...**

మహారాష్ట్రలో హోలిక దిష్టిబొమ్మను దహనం చేస్తారు. హోలీ వేడుకకు ఒక వారం ముందు యువకులు ఇంటింటికి తిరిగిపాత చెక్క సామాన్లు సేకరిస్తారు. ఉదయం వేసిన మంటలు సాయంత్రం దాకా మండుతూనే ఉంటాయి. అతిపెద్ద ఎత్తున మంటలకు ప్రత్యేకంగా చేసిన స్వీట్లను నైవేద్యంగా పెడతారు.

**మణిపూర్..**

మణిపూర్ లో ఓ ఆచారం ఉంది. మగ పిల్లలు ఆడ పిల్లలకు డబ్బులు ఇస్తేనే ఆడపిల్లలు వారి మీద రంగులు చల్లుతారు. రాత్రి సమయంలో చిన్న పెద్ద అందరూ కలిసి ఒకచోట చేరి మంటల చుట్టూ తిరుగుతూ నృత్యం చేస్తారు. ఇక్కడ వారం రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. చివరి రోజు కృష్ణుడి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తారు. దేశమంతా ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు హోలీ పండుగ జరుపుకుంటారు.

కొలనుపాక కుమారస్వామి

వరంగల్, సెల్: 9963720669

# హైదరాబాదీ ఆల్‌రౌండర్ క్రికెటర్

భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్‌గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కలివేటెడ్ స్టైలిస్ట్'గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు. అయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరపునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు. అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సాకర్యాలు అంతంత మాత్రమే. ఇప్పటిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు. అదే సీజన్లో రంజీ మ్యాచ్‌లలో పౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్‌కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించుకున్నాడు. లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్ లో విఫలమైనా, ఆ తర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఒక టెస్ట్ మ్యాచ్‌లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్‌గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవకాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి 59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్తాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్‌గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు. వెస్ట్ ఇండీస్ పై 1970 - 71 లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయ సింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్‌గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్‌గానూ

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# వనంతో జనం..'భయం భయం'

## - కోతుల దాడులు..
## వృద్ధులకు గాయాలు
## - బడిలో విష సర్పాల సంచారం
## - పల్లె ప్రకృతి వనం తరలించి కాపాడాలని వేడుకోలు



స్వర్ణ సాగరం,డోర్నకల్ మార్చ్ 02 :

గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఎకరం స్థలంలో వివిధ రకాల మొక్కలను నాటి,స్థానిక పౌరులు వ్యాయామాలు చేయుటకు ట్రాక్,ఆహ్లాదకరం వాతావరణం కల్పించుటకు చిన్నారులకు చిల్డ్రన్ పార్క్,సేదతీరుటకు సిమెంటు బల్లాలు నిర్మాణం, భవిష్యత్తు ప్రణాళికలతో ఏర్పాటు జరిపారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆనుకొని ఇండ్ల మధ్య ఎకరం విస్తీర్ణంలో పల్లె ప్రకృతి వనం నిర్మించారు. స్థానికులు బండి ఉపేంద్ర,వంగాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. పల్లె ప్రకృతి వనం వలన కోతుల గుంపులు,విష సర్పాల సంచారం,మందుబాబుల అడ్డాగా మారింది.చుట్టుపక్కల ఇండ్లు, ప్రభు త్వ పాఠశాలలోకి విషపు పురుగులు,కోతుల స్వేర విహారంతో విద్యార్థులు క్లాస్ రూములు,మధ్యాహ్న భోజనం చెయ్యలేని పరిస్థితి ఏర్పడింది.ఇండ్లలోకి చొరబడి బియ్యం,పప్పులు,అన్నం కూరలు నేలపాలు చేస్తున్నాయి. అడ్డుకున్న వారిపై దాడులకు పాల్పడి ఆసుపత్రి పాలైతున్నారు.చెట్లపై నివసించే విష సర్పాలు మనుషులపై పడుతుండటంతో బీతిల్లిపోతున్నారు. మందుబాబులు అడ్డాగా మల్చుకొని తాగి ఊగడం పరిపాటిగా మారిందని వారు తెలిపారు.నివాసాల్లో ఒంటరిగా మహిళలు ఉండలేని పరిస్థితి నెలకుందని వారు వాపోతున్నారు. ఇండ్లు,పాఠశాల మధ్య నుంచి పల్లె ప్రకృతి వనాన్ని తరలించి తమను కాపాడాలని వేడుకుంటున్నారు. పుష్ప మంగమ్మ తదితరులు ఉన్నరు

# "రైతుల ప్రయోజనం కోసమే కొనుగోలు కేంద్రాలు "





## నెల్లూరు జిల్లాలో 161 కేంద్రాలు
## పేదూరు సొసైటీ కొనుగోలు కేంద్ర ప్రారంభ సభలో డి సి ఓ గురప్ప

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 2

రైతుల ప్రయోజనం కోసమే ధాన్యపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా సహకార శాఖ అధికారి బి గురప్ప తెలిపారు.సోమవారం మండలంలోని పేదూరు

సహకార సంఘం ఆధ్యర్యంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి సహకారంతోసొసైటీ అధ్యక్షులు గూడూరు నారాయణ సభ్యులుమేనాటి శీనయ్యజాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డిమండల మండల వ్యవ సాయ అధికారిశిరీష రాణి సీఈవో పివి రమణమూర్తి రైతులు సంయుక్తంగా కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా డి సి ఓ మాట్లాడుతూరైతులు పండించిన గ్రేడ్ ఏ రకానికిక్వింటాల్ కురూ 2389ప్రకారం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు850క్వింటాల్సుకు రూ 20,306.50 చెల్లిస్తామన్నారు. అదే విధంగా సాధారణ రకాలకు క్వింటాల్ 2,369 తో పాటు రవాణాకు అవసరమైన గోని సంచులు లేబర్ రవాణా చార్జీలు ఆయా రైతుల ఖాతాలలో 24 గంటలలో జమ చేయడం జరుగుతుందన్నారు రైతులు తప్పనిసరిగా కేవైసీ నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు తాము నిర్దేశించిన ధరలకు మీగా తగ్గకుండా తమ విక్రయాలు జరుపుకోవచ్చన్నారు జిల్లావ్యాప్తంగా 161కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి వ్యవసాయం సాగుకు పుష్కలంగా సాగునీరు సమకూర్చామని ఎలాంటి ఇబ్బందులు లేవని సోమశివ జరాశయంలో 65 టిఎంసిలు నీటి నిల్వ ఉందని దళారుల బారి నుంచి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి కొనుగోలు కేంద్రాల ఆవశ్యకతను గుర్తు చేశారు. సీఈవో రమణమూర్తి డి సి ఓ తో పాటు వేదిక ప్రతినిధులను శాలువా లతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సూపర్వైజర్ బొడ్డు సునీల్ కుమార్ సీఈవో పి రమణమూర్తి

రైతులు జి సోమశేఖర్ రెడ్డి ఎస్ శివయ్య బి నవీన్ పి రాధాకృష్ణ ఈ రవి సిహెచ్ రాధాకృష్ణ సీనియర్ టిడిపి నాయకులు ముత్యాల శ్రీనివాసులుస్థానిక రైతులు పాల్గొన్నారు

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం నేత గూడూరు కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు





స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 02.

తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం నాయుడుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు గూడూరు కిషోర్ కుమార్ కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు కిషోర్ కుమార్ మొట్టమొదటి తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో,ఆనందంగా జీవిస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని దర్గా సెంటర్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# డక్కిలిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## వినతులు స్వీకరించిన తహసీల్దార్ శ్రీనివాసులు



స్వర్ణ సగరం డక్కిలి, (మార్చి 2)

తిరుపతి జిల్లా డక్కిలి మండలం ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో సోమవారం డక్కిలి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆర్జిదారులు హాజరయ్యారు. తహసీల్దార్ శ్రీనివాసులు ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సమస్యలను ఆరాతీశారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూవివాదాలు, పట్టాదారు పాసుబుక్స్ సవరణలు, రేషన్ కార్డులు, ఆదాయ, నివాస ధృవపత్రాలు, పెన్షన్ల మంజూరు వంటి అంశాలపై ఫిర్యాదులను సమర్పించారని చెప్పారు. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించిన తహసీల్దార్ సంబంధిత శాఖాధికారులకు తక్షణ విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అత్యవసర సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. రికార్డుల పరిశీలనలో జాప్యం లేకుండా డిజిటల్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదలు, వృద్ధుల అభ్యర్థనలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని కోరారు.ప్రజా వేదికలను ప్రతి సోమవారం నిర్వహిస్తామని, ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న రాణి , వివిద శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# చిలుకోడు లో గ్రామసభ

స్వర్ణ సాగరం డోర్నకల్ ఫిబ్రవరి 02



డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో సర్పంచ్ రాయల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సోమవారం గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, ప్రణాలిక రూప కల్పన అమలుపై ప్రజలతో చర్చించారు. అలాగే పలు శాఖల సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామనబోయిన రాజు, కార్యదర్శి కృష్ణ ప్రసాద్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలు ఉన్నారు

# డి సి ఓ ను సన్మానించిన సీఈవో



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 2

మండలంలోని పేదూరు సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం రైతు ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన జిల్లా సహకార శాఖ అధికారి బి గురప్ప ను సొసైటీ సీఈఓ పివి రమణమూర్తి శాలువాతో సత్కరించి సొసైటీ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ పేదూరు సొసైటీ కి జిల్లా లో మంచి గుర్తింపు ఉందని సిబ్బంది పనితీరును ప్రశంసించారు

# "కొనుగోలు కేంద్రం ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు"

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 2



మండలంలోని పేదూరు సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం డిసిఓ గురప్ప సొసైటీ అధ్యక్షులు గూడూరు నారాయణ జాఫర్ షాప్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి సంయుక్తంగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు కొనుగోలు కేంద్రం ప్రారంభించడం తమకెంతో ప్రయోజనమని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ సందేహాలను డిసిఓ ద్వారా నివృత్తి చేసుకున్నారు. తమ సొసైటీ సీఈవో రమణమూర్తి ఇతర అధికారులు తమకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు

# "ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు"

## నరుకూరు యూపీ పాఠశాలలో
## ప్రతిభ చూపిన విద్యార్థుల బహుమతి ప్రధానం
## సభలో ఎంపీటీసీ రఘుబాబు






తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 2

ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలు విద్యాభివృద్ధిలో ధీటుగా ఉన్నాయని నరుకూరు ఎంపీటీసీ కోణతం రఘు బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక యుపి పాఠశాలలో ఇటీవల పల్లెపాడు డైట్ కళాశాలలో భాషా దినోత్సవ సందర్భంగా హిందీ భాషలో ప్రతిభ చూపిన విద్యార్థులకు డీఈవో ద్వారా ప్రశంసలు అందుకున్నారు. వారితోపాటుఅదేవిధంగా శనివారం సైన్స్ దినోత్సవంలో తమ ప్రదర్శన లతో పట్టుసాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సన్మానించారు. మండల ఎంఈఓ లు వేణుగోపాల్ రెడ్డి జయ రామానాయుడు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీదేవి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గణనాధుని సేవలో బాంబే హైకోర్టు న్యాయమూర్తి మంజుషా దేశ్ పాండే

కాణిపాకం స్వర్ణ సాగరం మార్చ్ 2



కాణిపాక స్వామివారిని దర్శించుకున్న బాంబే హైకోర్టు న్యాయమూర్తి .కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మంజుషా దేశ్ పాండే , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 3/2/2026 11:27 PM Page 2



# జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో జనగణన కార్యక్రమం

స్వర్ణ సగరం దక్కిలి, (మార్చి 2)



తిరుపతి జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగస్వామ్యమవుతున్న అన్ని వర్గాల అధికారులకు మార్చి 3 నుండి 5వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయి.ఈ శిక్షణకు జనగణ నకు సంబంధించిన అన్ని జిల్లా అధికారులు, అన్ని ఆర్డీవోలు (=ఋాలు), తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు (ఫ్రీఋాలు), టెక్నికల్ అసిస్టెంట్లు/ఏఎస్ఓలు, డీలింగ్ అసిస్టెంట్లు తదితరులు హాజరుకావలసి ఉంటుంది. పై పేర్కొన్న అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని స్పష్టం చేశారు.శిక్షణ కార్యక్రమం Sri Venkateswara Universityలోని ప్రకాశం భవన్‌లో నిర్వహిం చబడుతుంది.శిక్షణకు హాజరయ్యే అధికారులు ముందుగా పంపిన పీపీటీలను, నోట్స్‌ను చదివి రావాలని సూచించారు. ఎటువంటి మినహాయింపులు ఉండవని, అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా పరిపాలన స్పష్టం చేసింది. కావున దక్కిలి తహసీల్దార్ శ్రీనివాసులు ఈ నెల 5వ తేదీ వరకు కార్యాలయంలో అందుబాటులో ఉండరని మండల ప్రజలు గమనించగలరు. అప్పటి వరకు డీటీ ప్రసన్న రాణి కార్యాలయంలో అందుబాటులో ఉంటుంది.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి- జడ్జి బి. రూపశ్రీ

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 02



మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు.కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలాత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన బీఈడీ పరీక్షలు



-తనిఖీ చేసిన స్క్వాడ్ బృందం.

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 02

కనిగిరి పట్టణంలోని జి.సి అండ్ వై.పి.యన్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న బిఈడి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు సోమవారం నాడు ప్రశాంతంగా ముగిశాయి.స్క్వాడ్ బృందం విజయ్ కుమార్, హర్ష ప్రీతమ్,శ్రీనివాసులు, పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి సంతృప్తి వెలిబుచ్చారు. జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షకు మొత్తము 228 గాను 220 మంది హాజరైనట్లు మిగతా 8 మంది గైర్హాజరు అయినట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలకుడు సాకం కాశిరెడ్డి,సి.ఎస్ మస్తానమ్మ తెలిపారు.

# అబా కార్డు నమోదుకు ప్రజలు సహకరించాలి

30 సంవత్సరాలు ప్రతి ఒక్కరు అభా కార్డు కు అర్హులు

చిలుకోడు ఎం ఎల్ హెచ్ పి సౌజన్య



స్వర్ణసాగరం మార్చ్ 02

డోర్నకల్ మండలం చిలుకోడు సబ్ సెంటర్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నేషనల్ హెల్త్ అథారిటీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అభా ) కార్డు ను 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎం.ఎల్.హెచ్.పి సౌజన్య కోరారు . ఈ కార్డు పొందడం ద్వారా ఐదు లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే 14, 15 ఏళ్ళు వయసు పైబడిన బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారించేందుకు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్ పివి ) వ్యాక్సిన్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు మేరకు త్వరలో గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి హెచ్ పి వి టీకా ను ఇవ్వనున్నట్లు చెప్పారు. అదేవిదంగా ప్రజలకు ఆరోగ్యం పట్ల ఇంటింటికి తిరుగుతూ మురికి నీరు నిల్వ ఉండకుండా ఇంట్లో బయట వాకిట్లో శుభ్రతను పాటించాలని సూచించారు.

# ఏర్పేడు పట్టణంలో ఉద్యమ నమోదు కార్యక్రమం...

ఏర్పేడు స్వర్ణసాగరం మార్చ్ 2



ఏర్పేడు పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ నమోదు కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ మరియు ఏర్పేడు మండల అధ్యక్షుడు కిరణ్ రామశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు క్రియాశీల సభ్యులతో మాట్లాడుతూ, జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపుని చ్చారు. పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యమ నమోదు కార్యక్ర మం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగును నింపింది-లూయిస్ బ్రెయిలీ








## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 02

బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 217 వ జన్మదిన ము పురస్కరించుకొని సోమవారం కనిగిరి అంధుల సంక్షేమ కార్యాలయంలో వీరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహి ంచడం జరిగింది.మొదట లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పెరుగు మురళి కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ లూయి బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధపడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారని అన్నారు. బ్రెయిలి లిపి ద్వారా అంధులు చదవగలగటం ప్రారంభించి, తమ జీవితాల్లో స్వావలంబన సాధించారు. బ్రెయిలి లిపి ఆధారంగా కంప్యూటర్లలో బ్రెయిలి స్క్రీన్ రీడర్లు, టచ్ స్క్రీన్ బ్రెయిలి పరికరాలు అభివృద్ధి చెందాయని తెలిపారు . బ్రెయిలి లిపి ఒక సింపుల్ కాన్సెప్ట్ అయినా, అంధుల చదవడం, వ్రాయడం, విద్యను స్వేచ్ఛతో పొందడంలో గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. ఈ లిపి 6 బిందువుల ఆధారంగా రూపొందించబడింది, ఇది అక్షరాలు, సంఖ్యలు, సంగీతం వంటి వివిధ అంశాలను సులభంగా ప్రదర్శించగలుగుతుంది. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు.డాక్టర్ పెరుగు మురళి కృష్ణ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలి అందరికి మార్గదర్శనం,అంధుల పట్ల శ్రద్ధ, అభిరుచి,సేవా భావంతో చేసిన పనులు మనందరికీ స్ఫూర్తి. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి తన లక్ష్యాన్ని చేరుకునే శక్తి నిచ్చింది.లూయిస్ బ్రెయిలి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి అంధుల హక్కుల కాంతి వంతమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమనికి అన్నదానం డాక్టర్ పెరుగు మురళి ఆర్థిక సహాయం అందించారు.డాక్టర్ గురుబ్రహ్మం జ్ఞాపకార్థంగా అడ్వకెట్ శ్రీనివాసులు (వాసు)దుప్పట్లు పంపిణి డాక్టర్ సుబ్బారెడ్డి హాస్పిటల్ శిరి బట్టలు షాప్ వేంకటాద్రి చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరయ్య, సింగయ్య,శ్రీను అంధులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అరుణోదయం పుస్తక ఆవిష్కరణ





కాణిపాకం, స్వర్ణ సాగరం మార్చ్ 2

అరుణోదయం పుస్తక ఆవిష్కరణ .కాణిపాకంకాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు గల్లా అరుణ కుమారి , మరియు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , స్వామివారిని దర్శించుకున్నారు, అనంతరం ఆలయంలోని ధ్వజస్తంభం దగ్గర కాణిపాకంలో అరుణోదయం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తరువాత ఆస్థాన మండపం నందు సమావేశం నిర్వహించడం నిర్వహించారు, సమావేశం నందు స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ కాణిపాకం దేవస్థానం అభివృద్ధిలో గల్లా అరుణ కుమారి కీలకపాత్ర పోషించిందని కొనియాడారు, ప్రతిచోట అడుగడుగునా దేవస్థానం అభివృద్ధిలో అడుగులు కనబడుతుందని తెలియజేశారు, గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ అభివృద్ధికి స్థలాలు ఇచ్చిన వారికి న్యాయం చేయాలని సూచించారు, ఇప్పుడు పాలకులు అదే విధంగా అభివృద్ధి చేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , మరియు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , మాజీ ఈ.ఓ కేశవులు, ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓలు రవీంద్రబాబు, మాధవరెడ్డి, ధనపాల్, చిత్తూరు డిపిఓ సుధాకర్, పుస్తక రచయిత రమేష్ నాయుడు, మాజీ చైర్మన్ జగన్నాథ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# "నిబద్ధత కలిగిన వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరం"

## గూడూరు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ మేకపాటి

## ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళి

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 3





నిబద్ధత కలిగిన వైఎస్ఆర్సిపి నేత గూడూరు ప్రభాకరరెడ్డినికోల్పోవడం దురదృష్టకరమని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొమరిక గ్రామంలోకోవూరు మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పీఏసీ చైర్మన్ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి ప్రభాకర రెడ్డికుటుంబాన్ని పరామర్శించారు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు గ్రామ రాజకీయాలలో చురుకు గా పనిచేస్తూ క్రమశిక్షణ కు కట్టుబడిన ప్రభాకర్ రెడ్డి మృతి చెందడం పార్టీకి తీరని లోటన్నారు. ప్రభాకర్ రెడ్డి కుమారులు శివకుమార్ రెడ్డి సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించాలన్నారు మాజీ ఎంపీ తో పాటు మాజీ శాసనసభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి వైసిపి సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి కె బాల శంకర్ రెడ్డి బట్టేపాటి నరేంద్ర రెడ్డి గండవరపు వసంత కుమార్ రెడ్డి కొండ్లపూడి శ్రీనివాసులు రెడ్డి స్థానిక నాయకులు అభిమానులు ఉన్నారు

# ముత్తుకూరు లో మెగా హెల్త్ క్యాంప్







ముత్తుకూరు..స్వర్ణ సాగరం

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం అదాని కృష్ణపట్నం పోర్ట్ ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ మెగా వైద్య శిబిరంలో 212 మందికి పరీక్షలు నిర్వహించి, వైద్యులు సూచన మేరకు ఉచిత మందులు అందించారు. ముత్తుకూరు గ్రామ పంచాయతీలో గ్రీవెన్స్ డే రోజున అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ అదానీ ఫౌండేషన్ ముత్తుకూరు ఎం.పి.డి.ఓ. కార్యాలయం మరియు సాధారణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. నెల్లూరు అపోలో హాస్పిటల్స్ కు చెందిన స్పెసిలిస్ట్ వైద్యులు డాక్టర్ సుహాసిని- జుచీ సర్జన్, డాక్టర్ ప్రీతి- నేత్ర వైద్యుడు మరియు అదానీ ఫౌండేషన్ డాక్టర్ సిహెచ్. సుహర్షన్ రెడ్డి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించడం చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు గ్రామస్తులు ఉ ఉద్యోగులు, సాధారణ ప్రజలు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కొమరిక మాజీ సర్పంచ్ గూడూరు ప్రభాకర రెడ్డి కాలధర్మం



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 2

మండలంలోని కొమరిక మాజీ సర్పంచ్ వైఎస్సార్సీపీ క్రియాశీలక నేత సౌమ్యులు వివాదరహితులు గూడూరు ప్రభాకర రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ప్రభాకర రెడ్డి బాల్యం నుంచి రాజకీయాలపై ఆసక్తితో గ్రామ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సర్పంచిగా గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకున్నారు ఆయా సమస్యలను పరిష్కరించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేయడం ఉన్నతాధికారులను కలవడం పదవులతో సంబంధం లేకుండా సేవాభావంతో పనిచేయడం ఆయన నిజాయితీకి దర్పణంగా భావించవచ్చు. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిఆరాధ్య దైవంగా భావిస్తూ కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ముఖ్య అనుచరునిగా వ్యవహరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారుఆయన కుమారుడు శివకుమార్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ వైఎస్ఆర్సిపి లోప్రస్తుతం క్రియాశీలకంగా పనిచేస్తున్నారుఆయన మృతి తీరని లోటుగా స్థానిక వైఎస్ఆర్సి పి కార్యకర్తలు అభిమానులు భావిస్తున్నారు

# ముత్తుకూరు మత్స్య కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

## ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ

ముత్తుకూరు...స్వర్ణసాగరం





మత్స్య కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవం గ్రామంలో కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి ఇంటికీ మొక్కల పంపిణీగ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లిన విద్యార్థులు మొక్కలను పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను విద్యార్థులకు,ఉపాధ్యాయులకు వివరించారు.పర్యావరణ సమతుల్యత అందరి బాధ్యత ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె. ధనపాల్ గారు మాట్లాడుతూ.. మొక్కలు నాటడం మరియు వాటిని సంరక్షించడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని పేర్కొన్నారు.ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ డాక్టర్ కె. త్రివేణి గారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మొక్కలు నాటడం వల్ల పరిసరాలు శుభ్రంగా ఉండటమే కాకుండా, ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర ఎంత కీలకమో విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడం అభినందనీయమని వారు కొనియాడారు.

# అక్రమ వ్యాపారులకు వరం-రేషన్ బియ్యం స్మగ్లింగ్





## మామూళ్ల మత్తులో అధికారులు

పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 2.

ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారులకు వరంగా మారింది. పెళ్లకూరు, రావులపాడు, పునబాక తదితర గ్రామాల నుండి సేకరించిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారస్తులు పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈతంతు గత కొన్ని ఏళ్లుగా కొనసాగుతోంది. ఓఅక్రమ వ్యాపారి మండలంలోని పలు గ్రామాల్లో దళారులను ఏర్పాటు చేసుకొని, తద్వారా బియ్యం పేదల నుండి సేకరించి ఆటోల్లో తరలించి పునబాక రైస్ మిల్లు ప్రాంతంలో రహస్యంగా డంప్ చేస్తున్నారు. సోమవారం పెళ్లకూరు గ్రామం నుండి పట్టపగలే రేషన్ బియ్యాన్ని తరలించకపోతున్నారు. అడ్డుపడిన స్థానికులపై పై దుర్భాషలాడీ అక్రమ వ్యాపారం సజావుగా సాగడానికి ప్రభుత్వపరంగా పలు శాఖ అధికారులు కూడా మామూలు ఇస్తున్నామంటున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు వ్యవహరించడంతో రేషన్ బియ్యం యదేచ్ఛగా పెళ్ళకూరు మండలం నుండి తరలిపోతోంది. ఇలాంటి అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపి కట్టడి చేయాల్సిన అధికారులు ఎందుకు పట్టించుకోకపోవడం లేదని స్థానికులు పలు రకాలుగా విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ బియ్యం స్పందింగ్ పై కొరడా ఝళిపి గట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కార్మిక సమస్యలపై యూనియన్ మెమొరాండం

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 02

వర్క్‌షాప్‌ను సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ సందర్శించారు. సి.ఆర్.ఎస్ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ శ్రీనివాస్ జీఎం ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జీఎం సి.ఆర్.ఎస్ పరిధిలోని వివిధ షాపులను సందర్శించి కార్మికుల పనితీరు, కోచ్‌ల మరమ్మతుల నాణ్యతపై పరిశీలించారు. కోచ్‌లను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిడబ్ల్యూఎం శ్రీనివాస్ కార్మికులు పనులను నాణ్యత పరంగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని జీఎం కి వివరించారు. తదుపరి అడ్మినిస్ట్రేషన్ విభాగానికి విచ్చేసిన జీఎం ని సి.ఆర్.ఎస్ మజ్దూర్ యూనియన్ కార్యవర్గం శాలువాతో సత్కరించి పలు సమస్యలపై మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సెక్రటరీ కాళహస్తి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి జీఎం కి





సమస్యలను వివరించారు.వర్క్‌షాప్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని షాపులకు ఇన్సెంటివ్‌ను 50 శాతం తగ్గకుండా ఇవ్వాలని కోరారు. అలాగే వర్క్‌షాప్‌లో సరెండరింగ్ పోస్టులను నిలిపివేయాలని, సి.ఆర్.ఎస్ హాస్పిటల్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లు, రేడియోగ్రాఫర్ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కోర్ యాక్టివిటీ పనులను ఉద్యోగులకే ఇవ్వాలని, నాన్‌కోర్ యాక్టివిటీ పనులను కాంట్రాక్టులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్, రైలు కళ్యాణ్ కోసం కొత్త భవనాలు నిర్మించాలని, శిధిలావస్థలో ఉన్న రైల్వే క్వార్టర్సలను తొలగించి కొత్తవాటిని నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు మెరుగైన హాస్పిటల్‌కు రెఫరల్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఎస్ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ కాళహస్తి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి, ట్రెజరర్ మునికుమార్, హెన్రీ పాల్, ముని రాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జులాయికి అలవాటు పడి..

- మహిళ ల్లో.. నగదు కాజేయడానికి "మాస్టర్" స్కెచ్..
- సీసీ కెమెరాలతో... పట్టుబడిన బడిపంతులు
- ఇతర నిందితుల కోసం పోలీసుల వేట..?
- నిందితులను జైలుకు పంపాల్సిందే... బాధితులు ఆవేదన..

కార్వేటి నగరం: శ్రీరంగరాజపురం స్వర్ణ సాగరం (మార్చి 2 )



అతనొక ప్రభుత్వ ఉద్యోగి,, కాదు... కాదు... అతనొక "బడి పం తులు" అతని అలవాట్లు ఎనలేనిది .. నిత్యం జూదం... లంజరికం.. ఇలా ఇలా.. మరెన్నో అలవాట్లకు బానిసై... ఉపాధ్యాయ వృత్తికే మ చ్చ తెచ్చే విధంగా అతని అలవాట్లు పెడదారిన అంటే బజారున నిల బెట్టాయి. కారణం అతనికి నిత్యం డబ్బు అవసరం. తన అవస రాలను తీర్చుకోవడానికి.. తన నివాసం ఉండే పరిసరాల గ్రామా ల లో... వచ్చే పోయే మహిళలను నిరంతరం పసికట్టాడు. ఇంతటితో ఆగకుండా.. మాస్టర్ ప్లాన్ తో నగలు కాజేయడానికి.. మరో ముగ్గురితో కలిసి పథకం వేశాడు. ఈ పథకంలో భాగంగా.. గత వారం 24 వ తారీకున, మంగళవారం రాత్రి 7 గంటల సమీపంలో దారి కాచిన ముగ్గురు ఆగంతకులు స్కూటీపై వెళ్తున్న ముగ్గుర మహిళపై అడ్డగించి.. ఉంచుకున్న మిరపపొడిని చల్లారు. ఈ క్రమంలో స్కూటీ నడుపుతున్న మహిళ పెద్దగా అరవడంతో ముగ్గురు దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు.

**మహిళలపై ఆఘాహిత్యం జరిగిందిలా..?** చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని, కార్వేటినగరం మండలం, కత్తిరి పల్లి గ్రామానికి చెందిన అనుమానితుడుగా ఉన్న వాసు బడిపంతులు ఈ పథకం రచించినట్లు సీసీ కెమెరా ద్వారా పోలీసులు గుర్తించారని బాధితులు చందన, జయసుధ లు తెలిపారు.

**దాడి జరిగిందిలా..** కార్వేటినగరం మండలం, పొన్నగల్లు గ్రామానికి చెందిన చందన జయసుధ లు ప్రతిరోజు ఉదయం తన స్వగ్రామం నుంచి.. తమిళనాడు రాష్ట్రమైన పల్లి పట్టుకు బట్టల దుకాణంలో పనిచేయడానికి వెళుతుంటారు. ఇదే మండలం కత్తిరి పల్లి గ్రామానికి చెందిన బడిపంతులు అయిన వాసు ఈ దారి దోపిడికి ఒడి గట్టి ఫ్రీ ప్లానుగా పథకం రచించాడు. ముగ్గురు హనుమాయులను దారితోపిడి చేయడానికి పక్కా పథకం రచించాడు. ఈ పథకంలో భాగంగా 24 తారీకు గురువారం కార్వేటినగరం మండలం, కత్తిరిపల్లి – పొన్నగల్లు గ్రామాల నడిబొద్దున ఉన్న చెరువు కట్టపై దోపిడీకి ఒడిగట్టారు. ఈ క్రమంలో దోపిడీ చేయడానికి వాసు అనే అతను కత్తిరి పల్లి ఒక దుకాణంలో... 1/2 కేజీ మిరపపొడి తీసుకున్నట్లు సీసీ కెమెరాలు రికార్డు అయింది. మిరపపొడిని తన అనుమాయిలకు ఇచ్చి, ఆపై అతను కత్తిరిపల్లెలో వీరి రాక కోసం దారి కాచాడు. చందన, జయసుధ స్కూటీపై గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో కత్తిరిపల్లి దాటుకొని పొన్నగల్లు రహదారి వెంట వెళ్లడం గమనించిన వాసు,, ఫోన్ ద్వారా వీరి రాకను తన అనుమాయు లకు చేరవేశాడు . అనంతరం దారి కాచిన దుండగులు ఒక్కసారిగా స్కూటీపై వస్తున్న మహిళలపై మిరపపొడి తో దాడి చేశారు. ఈ మహిళలు ఏదో జరుగుతుంది నీ కేకలు వేయడంతో అటు పక్కనే ఉన్న గ్రామాల నుంచి.. మనుషులు పరిగెత్త రావడంతో... ఈ దుండగులు అక్కడి నుంచి పరారయ్యారని బాధితులు తెలిపారు. వీరితో పాటు చందన కూతురు ఇంటర్ పరీక్ష రాసి, అమ్మ పనిచేసే చోటికి చేరింది. ముగ్గురు స్కూటీ పై తెరవడానికి బయలుదే రారు. ఈ క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన అర్ధగంటలోపే.. సమాచారం తెలుసుకున్న పోలీసు శాఖ ఘటన స్థలానికి చేరుకుందన్నారు. ఈ క్రమంలో ఈ సంఘటనపై సమీపంలో ఉన్న కత్తిరి పల్లి గ్రామంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా ఫుటేజీలను పరిశీలించారు. ఈ ఘటన లో బడి పంతులైన... వాసు ఆచూకీ ఉన్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారని బాధితులు వివరణ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు మరలా మరలా జరగకుండా ఉండటానికి... పోలీస్ శాఖ తగు చర్యలు చేపట్టి న్యాయం చేయక ఉంచాలని బాధితులు కోపోయారు.

**ముగ్గురు దుండగుల ఆచూకీ కోసం.. వేట...?ఎస్ఐ తేజస్విని**

ఈ ఘటనలో పాల్గొన్న.. ఒక రు.. లభించిందని... అతని ద్వారా ముగ్గురు ఆచూకీ కోసం.. జల్లెడ పడుతున్నట్లు, అలాగే బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని వివరణ ఇచ్చారు.

# కె ఎస్ ఎస్ సర్వేలో అర్హులందరికీ చేరుతున్న సంక్షేమ ఫలాలు

## మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి



రామకుప్పం స్వర్ణసాగరం మార్చి 2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అమలు చేసిన కే ఎస్ ఎస్ సర్వేల ద్వారా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సమకూర్తాయని మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు సోమవారం రామ్ కుప్పం పంచాయతీ 69 బూత్ నెంబర్లు ఇంటింటా తిరిగి కె ఎస్ ఎస్ సర్వేను నిర్వహించారు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయా అంటూ ఆరా తీశారు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకపోవడంతో కె ఎస్ ఎస్ సర్వే ద్వారా ఆ కుటుంబానికి లబ్ధి చేకూతున్నట్లు చెప్పారు మండలంలో ఈ కార్యక్రమాన్ని ఇంటింటా తిరిగి వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు సకాలంలో కె ఎస్ ఎస్ సర్వేను పూర్తి చేసి పార్టీ అధిష్టానం మేరకు కుప్పం పార్టీ కార్యాలయంలో సమకూర్చుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో నెలకొన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో కుప్పం ఏరియా కమిటీ డైరెక్టర్ ఆర్ విజయ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అల్లి శీన, మండల ఎస్సీ సెల్ఫ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బూత్ కమిటీ కన్వీనర్ చలపతి, టిడిపి ముఖ్య నేత మనీ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టపగలే చెరువు ఆక్రమణ,

## జేసీబీతో ఈదులగుంట చెరువులో పనులు -- స్థానికుల ఆగ్రహం,



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

తొట్టంబేడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఈదులగుంట చెరువులో పట్టపగలే జేసీబీ యంత్రాలతో ఆక్రమణలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా చెరువు పరిధిలో మట్టిని తవ్వి ప్లాట్లు వేస్తున్న వైనంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. స్థానికుల సమాచారం మేరకు చెరువు పరిధిని ఆక్రమిస్తూ నివాస స్థలాలుగా మార్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఎల్ఐసీ కాలనీ, బంగారమ్మ కాలనీ, చిలకవారి కండ్రిగ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు కబ్జాలకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు పేర్కొన్నారు. రోజురోజుకు ఇలాంటి ఆక్రమణలు పెరుగుతుండటంతో భవిష్యత్‌లో వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద ముప్పు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువులు, కాలువలు ప్రజల సామూహిక ఆస్తులని, వాటిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని గ్రామస్తులు చెబుతున్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖలు స్పందించి ఆక్రమణలను అడ్డుకోవాలని, ఇప్పటికే జరిగిన పనులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీతో... డిసిసి అధ్యక్షుడు రమేష్ బాబు..



వికారాబాద్( శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం : మార్చి 2 :

భారతదేశ భవిష్యత్తు ప్రధాని రాహుల్ గాంధీని.. చిత్తూరు జిల్లా డిసిసి అధ్యక్షులు డి రమేష్ బాబు కుటుంబ సమేతంగా కలిసారు. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరం భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ లో జరిగింది. సందర్భంగా ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కూడా హాజరయ్యారు.

# గంగవరంలో వైభవంగా శ్రీ ప్రక్కేలమ్మ తల్లి చలిపిండి పానకాల ఉత్సవాలు..

కోవూరు, స్వర్ణసాగరం, మార్చి 2 :



కోవూరు మండలం గంగవరం గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ ప్రక్కేలమ్మ తల్లి కి చలిపిండి పానకాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు మరియు అర్చనలు నిర్వహించారు.

**ఆకట్టుకున్న విశేష అలంకరణ...**ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని రంగురంగుల పుష్పాలతో విశేషంగా అలంకరి ంచారు. ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు.

**ఉభయకర్తలుగా 'గోనెల బ్రదర్స్'...**వ్యవహరించి ఉత్స వాల ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, దర్శనానికి వచ్చిన భక్తులందరికీ వారు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

**పూజా విశేషాలు:** అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి అర్చనలు.

**నైవేద్యం:** సాంప్రదాయబద్ధంగా సమర్పించిన చలిపిండి, పానకం.

భక్తుల రద్దీ: గంగవరం పరిసర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు.

అమ్మవారి కృపాకటాక్షాలు గ్రామంపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రార్థించారు.

# సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 70వ వార్షికోత్సవం



రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 02

రేణిగుంటలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీ డబ్ల్యూ సీ) కార్యాలయంలో 70వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వ్యవసాయ ఉత్పత్తుల పరిరక్షణలో మరియు శాస్త్రీయ నిల్వ పద్ధతుల్లో సి డబ్ల్యూ సి పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు, భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ స్థాపించి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, రేణిగుంట యూనిట్ లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేనేజర్ రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సరైన నిల్వ వసతులు కల్పించి, అవి పాడవకుండా శాస్త్రీయ పద్ధతులను అవలంబించడంలో సి.డబ్ల్యూ.సి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. 70 ఏళ్లుగా సంస్థ నిరంతరాయంగా అందిస్తున్న సేవలను ఆయన గుర్తు చేశారు. నేడు మా సంస్థ 70వ ఫౌండేషన్ డే జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. రేణిగుంట గోదాము ద్వారా ఎంతోమంది రైతులకు, వ్యాపారులకు మేము లాయల్ సర్వీసెస్ అందిస్తున్నాం. అత్యాధునిక టెక్నాలజీతో పంటల రక్షణకు పెద్దపీట వేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మేనేజర్ సిద్ధరామయ్య ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆయనను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# బాలికలపై లైంగిక దాడుల నివారణే లక్ష్యంగా ఆపరేషన్ చిన్నారి తల్లి



ముత్తుకూరు.. స్వర్ణసాగరం

మండలంలోని జంగాల కండ్రిగ గ్రామంలోని జగన్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సి.హెచ్ . కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, నెల్లూరు విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ చిన్నారి తల్లి, సురక్షిత బాల్యం – సుస్థిర భవిష్యత్తు ధ్యేయంగా, బాలికలపై లైంగిక దాడుల నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ా ు ఖ యూనిట్ ాూ × వై. శ్రీహరి తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థినిలకు హ్యూమన్ ట్రాఫికింగ్, శక్తి యాప్, మహిళలు మరియు బాలబాలికల భద్రతా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థినీలచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి హెప్సీ కళారాణి, ఐ.సతీష్ బాబు, సిబ్బంది టీవీఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 3/2/2026 11:27 PM Page 4



## విజయవాడ రాష్ట్ర సదస్సుకు భారీగా తరలిరండి,

### మహిళా సాధికారతే అభివృద్ధి పునాది -- సిడిపిఓ శాంతి దుర్గ పిలుపు,



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

మహిళా శ్రేయస్సే సమాజ పురోగతికి మార్గదర్శకమని, మహిళా సాధికారత లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులు శాంతి దుర్గ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర అధ్యక్షులు కే. ఆర్. సూర్యనారాయణ పిలుపు మేరకు మార్చి 7న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సదస్సుకు సంబంధించిన గోడపత్రికను సోమవారం శ్రీకాళహస్తిలోని తెలుగు గంగ డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళల పాత్ర రోజురోజుకూ పెరుగుతోందని, మహిళా ఉద్యోగుల సమస్యలు, హక్కులు, సేవా భద్రత, పదోన్నతుల అంశాలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర స్థాయి వేదికగా జరుగనున్న ఈ సదస్సు మహిళా ఉద్యోగుల ఐక్యతకు బలం చేకూర్చుతుందని తెలిపారు. తెలుగు గంగ కార్యాలయంలోని మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏపీసిపీఎస్ఈఏ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్. విజయలక్ష్మిను ఆహ్వానిస్తూ అధికారిక ఆహ్వాన పత్రాలను అందజేశారు. మహిళా సాధికారత అంశాలతో నిర్వహించనున్న ఈ సదస్సు ఉద్యోగుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ కార్యదర్శి భాష, ఉపాధ్యక్షులు గజలక్ష్మి తదితరులు, తెలుగు గంగలో పనిచేస్తున్న మహిళా ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షర స్కూల్లో రోబోటిక్ తరగతులు



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని అక్షర పబ్లిక్ స్కూల్ లో కరస్పాండెంట్ ముని ప్రతాప్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు రోబోటిక్ కోడింగ్ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు 2026- 27 విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో రోబోటిక్ కోడింగ్ తరగతుల్లో నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. ప్రతి విద్యార్థి రోబోటిక్ కోడింగ్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు తయారుచేసి, ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలించి, విద్యార్థులు చేసిన ఎక్స్పరిమెంట్ల అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థులను నైపుణ్యత ఉంటుందని, విద్యార్థులను సైన్స్ కి సంబంధించిన ఎక్స్పరిమెంట్ తయారీ వైపు విద్యార్థులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనలు -- టపాకాయల గోడౌన్లు సీజ్





ఏర్పేడు, స్వర్ణసాగరం మార్చి 2:

ఏర్పేడు మండలం మేర్లపాక, పల్లం గ్రామాల్లోని స్టాండర్డ్ టపాకాయల (ఫైర్ వర్క్స్) గోడౌన్లను రెవెన్యూ, పోలీస్, ఫైర్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం, అవసరమైన భద్రతా చర్యలు మరియు పరికరాల లోపం, సరైన నిల్వ విధానం అనుసరించకపోవడం గుర్తించారు.ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు టపాకాయల గోడౌన్లను వెంటనే సీజ్ చేశారు. వ్యాపారులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించగా, భవిష్యత్తులోనూ ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘు వంశీ, రేణిగుంట డి.ఎస్.పి వై. శ్రీనివాసరావు, శ్రీకాళహస్తి ఫైర్ ఆఫీసర్, ఏర్పేడు ఎమ్మార్వో భార్గవి, చంద్ర శేఖర్, సీఐ బి. శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## సాంబయ్యపాలెంలో 350 మందికి రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం గ్రామంలో 350 మంది లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను తహసీల్దార్ భారతి పంపిణీ చేశారు.ఏపీ ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని ఆమె తెలిపారు. భూమి వివరాలు స్పష్టంగా నమోదు చేసిన ఈ పుస్తకాలు రైతులకు రుణాలు, ఇతర లావాదేవీలకు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందుకోవడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ ప్రజాసేవకే కట్టుబడి ఉందని, సమస్యలు ఉంటే కార్యాలయాలకు వచ్చి తెలియజేయాలని తహసీల్దార్ సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఉన్నతాధికారులు ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, వీఆర్వోలు కన్నయ్య, రవి, దినేష్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పరుశురామేశ్వర స్వామి సేవలో బోయపాటి శ్రీను

ఏర్పేడు స్వర్ణసాగరం మార్చ్ 2



శ్రీ పరుశు రామేశ్వర స్వామి దేవస్థానాన్ని ప్రముఖ సినిమా దర్శకుడు బోయపాటి శ్రీను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు గారు, కార్యనిర్వాహణాధికారి ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థ--ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఏప్రిల్ 19 నుంచి 23 వరకు జరగనున్న మహాకుంభాభిషేకం వివరాలను ఆలయ చైర్మన్ తెలియజేస్తూ ఆహ్వానించగా, బోయపాటి శ్రీను గారు సానుకూలంగా స్పందించి మహాకుంభాభిషేకానికి తప్పకుండా హాజరవుతామని తెలిపారు.

## కామ్రేడ్ కృష్ణ మృతికి రెడ్ ఫ్లాగ్ కప్పి నివాళి అర్పించిన సిపిఎం

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 02

రేణిగుంట మండలం తిమ్మయ్య గుంట గ్రామానికి చెందిన రేణిగుంట సిపిఎం పార్టీ శాఖ సభ్యుడు కామ్రేడ్ కృష్ణ మృతి చెందాడని వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు సిపిఎం నాయకత్వం కలిసి తిమ్మయగుంట నివాసంలో వద్ద ఉంచిన కృష్ణ పార్థు దేహం పైన సిపిఎం రెడ్ ఫ్లాగ్ కప్పి జోహార్లు అర్పిస్తూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంతాపం ప్రకటించి మౌనం పాటించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ 2025 మార్చి 3తేది రాత్రి సమయంలో తన స్కూటర్లో తిరుపతి నుండి తిమ్మయ్య గుంట నివాసానికి వస్తున్న సందర్భంగా తిరుపతి డీ మార్ట్ వద్ద రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ జరిగి తలకు బలమైన గాయం కావడంతో గత కొంతకాలంగా ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తిరుపతి మెడిగో ఆసుపత్రిలో తలకు ఆపరేషన్ జరిగి ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారని తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ తరఫున వారి కుటుంబానికి, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని సంతాపం ద్వారా తెలియపరుస్తున్నామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆయన డివైఎఫ్ఐ యువజన సంఘం లో 1992లో చేరి, 1993లో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై సిపిఎం పార్టీ సభ్యత్వం తీసుకొని డివైఎఫ్ఐ యువజన సంఘం భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. సిపిఎం పార్టీ రేణిగుంట టౌన్ శాఖ సభ్యుడిగా పనిచేశారు. శెట్టిపల్లి ఇంటి స్థలాల భూ పోరాట కమిటీ కార్యదర్శిగా నాయ కత్వం బాధ్యతలు తీసుకొని అహర్నిశలు కృషిచేసి ప్రభుత్వం ద్వారా పేదలకు పట్టాలు సాధించిపెట్టారు అని అన్నారు. శెట్టి పల్లి ఇంటి స్థలాల భూ పోరాట కమిటీ అధ్యక్షుడు రాధాకృష్ణ, డివైఎఫ్ఐ నాయకుడు చినబాబు, నరేంద్ర మాట్లాడుతూ అతను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన తన తుది శ్వాస వరకు సిపిఎం పార్టీ ఉద్యమాలు, పోరాటాల్లో ముందుండి పనిచేశారని తెలిపారు. పార్టీ నేర్పిన క్రమశిక్షణ, నిబద్ధత, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రభుత్వం తోను, అధికారులతోను రాజీపడకుండా ప్రజల పక్షాన అండగా నిలబడి పోరాటాలు నడిపిన కామ్రేడ్ కృష్ణ ను కోల్పోవడం తిరుపతి జిల్లా సిపిఎం పార్టీకి తీరనిలోటని తెలిపారు. కామ్రేడ్ కృష్ణ పార్థివ్ దేహాన్ని సందర్శించి రెడ్ ఫ్లాగ్ తో నివాళులు సంతాపం తెలియజేసిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, అంగేరి పుల్లయ్య, సుబ్రహ్మణ్యం, చల్లా వెంకటయ్య, జయచంద్ర, వేణు, సాయి లక్ష్మి, బాల సుబ్రమణ్యం, రాధా, మల్లికార్జున్, బుజ్జి, చినబాబు, మోహన్ నాయుడు, రేణిగుంట సిపిఎం నాయకత్వం హరినాథ్, సెల్వరాజ్, వెంకటరమణ, ఈశ్వరమ్మ, సత్య శ్రీ, శివానందం, దిలీప్ భాషా, రాజశేఖర్, కరీముల్లా, భాస్కరాచారి, కుప్పస్వామి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి, రాధాకృష్ణ, జయలక్ష్మి, మునేంద్ర తదితరులు నివాళులర్పించారు.



## ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ నాయుడుపేట తహసిల్దార్ మాగర్ల రాజేంద్ర.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మార్చి 02.



ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కరించాలని తహసిల్దారు మాగర్ల రాజేంద్ర అన్నారు.సోమవారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్జిదారుల నుండి సావధానం గా వింటూ రెవిన్యూ సిబ్బందితో కలసి చిన్న చిన్న సమస్యలపై 10అర్జీలను స్వీకరించారునాయుడుపేట మండల తహసిల్దార్ మాగర్ల రాజేంద్ర మాట్లాడుతూ వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని స్పందనకు అర్జీలు ఇచ్చిన సంబంధిత అధికారులకు తెలియజేశారు. తహసిల్దార్ వెంట హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు సిబ్బంది ఉన్నారు.

## కాల్వలే కాలుష్య కూపాలుగా మారిన ఈదులగుంట,

### విషజ్వరాల బారిన పడుతున్న కాలనీవాసులు -- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,





తొట్టంబేడు మండలం పరిధిలోని తొట్టంబేడు గ్రామ పంచాయతీలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈదులగుంట కాలనీలో డ్రైనేజీ కాల్వలు చెత్తాచెదా రాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు నీటితో నిండిపోయి కాలుష్య కూపాలుగా మారాయి. కాల్వల నుంచి ఎగిసి పడుతున్న దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు.డ్రైనేజీ నీరు రోజుల తరబడి నిల్వ ఉండ టంతో దోమల పెరుగుదల అధికమై, కాలనీలో విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. వైరల్ ఫీవర్, డెంగ్యూ లక్షణాలతో పలువురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని సమాచారం. చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సమస్యపై పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. “మేము పన్నులు క్రమంగా చెల్లిస్తున్నాం. కానీ కనీస పారిశుధ్య సదుపాయాలు కూడా కల్పించడం లేదు” అని వారు వాపోతున్నారు.ఇక పంచాయతీ నిధుల వినియోగంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అత్యవసర పనులు వదిలిపెట్టి నిధులు ఇతరత్రా ఖర్చు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ నిర్వహించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పరిస్థితి మరింత విషమించకముందే జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకుని సమగ్ర పరిశీలన నిర్వహించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని ఈదులగుంట కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.కాల్వలు శుభ్రం చేసి పారిశుధ్యాన్ని పటిష్టం చేస్తేనే ప్రజారోగ్యం కాపాడబడుతుందని వారు స్పష్టం చేస్తున్నారు.

## గ్రామీణ మహిళకు రాష్ట్రపతి పురస్కారం,

### కలంకారి కళాకారిణి మల్లం సునందకు ఘన సత్కారం,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,





శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం చిన్నసింగమల గ్రామానికి చెందిన గ్రామీణ మహిళ, కలంకారి కళాకారిణి మల్లం సునందకు రాష్ట్రపతి చేతుల మీదుగా గౌరవ పురస్కారం లభించింది. ఫిబ్రవరి 24న ద్రౌపది ముర్ము ఆమెను సత్కరించి షీల్డ్ అందజేశారు.

2006 సంవత్సరం నుంచి కలంకారి కళను అభ్యసిస్తూ జీవనాధారం సాగిస్తున్న మల్లం సునంద, కరోనా సమయంలో భర్తను కోల్పోయిన అనంతరం పూర్తిగా ఈ వృత్తిపైనే ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నారు. కలంకారి ద్వారా వచ్చిన ఆదాయంతో తన పిల్లలకు ఉన్నత విద్య అందిస్తూ, గ్రామీణ మహిళగా స్వావలంబనతో జీవనం సాగిస్తున్నారు.తాను నేర్చుకున్న కళను మరింత విస్తరించాలనే లక్ష్యంతో గ్రామంలోని 27 మంది మహిళలకు కలంకారి శిక్షణ అందిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. మహిళా సాధికారత దిశగా ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయంగా నిలుస్తున్నాయి.ఈ నెల 16న రాష్ట్రపతి భవన్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, శ్రీకాళహస్తి ప్రాంతానికి చెందిన 21 మంది కలంకారి కళాకారులను ఆహ్వానించారు. అక్కడ గత శతాబ్ద కాలంగా ఉన్న చిత్రపటాల స్థానంలో శ్రీకాళహస్తి కలంకారి డిజైన్లను ఏర్పాటు చేసే కార్యాచరణలో భాగంగా కళాకారులు తమ కళా కృతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కళాకారులను అభినందించి సత్కరించారు.“ఒక గ్రామీణ మహిళగా దేశ అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతిని కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. మహిళా సాధికారతకు ప్రోత్సాహం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతికి కృతజ్ఞతలు” అని మల్లం సునంద తెలిపారు.

## టపాకాయల గోదాములపై అకస్మిక దాడులు,

### అనుమతులు లేకుంటే కఠిన చర్యలు,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,



తొట్టంబేడు మండల పరిధి లోని టపాకాయల గోదాములపై సోమవారం తహసీ ల్దార్ భారతి, డి.ఎస్.పి నరసింహామూర్తి ఆధ్వ ర్యంలో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. లైసెన్సులు లేకుండా టపాకాయలు విక్రయిస్తే తీవ్ర చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.గోదాముల్లో నిల్వ ఉంచిన సరుకు పరిమితిని పరిశీలించి, స్టాక్‌కు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. నిర్దేశిత పరిమితికి మించి సరుకు ఉన్నా, బిల్లులు లేని పరిస్థితుల్లో లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘనపై రాజీ లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు.తనిఖీల్లో రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిమల్లం పరశురామేశ్వరాలయం -- ప్రపంచానికి శైవ చరిత్రను చాటుతున్న అపూర్వ క్షేత్రం

ఏర్పేడు స్వర్ణసాగరం మార్చ్ 2


తిరుపతి ఏర్పేడు మండలంలోని గుడిమల్లం గ్రామంలో ఉన్న గుడిమల్లం పరశురామేశ్వరాలయం భారతదేశ శైవ సంప్రదాయంలోనే అత్యంత ప్రాచీనమైన, విశిష్టమైన ఆలయంగా ఖ్యాతి గడించింది. క్రీ.పూ. 2--3 శతాబ్దాల నాటిదిగా చరిత్రకారులు భావిస్తున్న ఈ ఆలయం, ఆంధ్ర శాతవాహనుల కాలంలో ఆవిర్భవించినదని ఇక్కడ లభించిన శాసనాలు, పురావస్తు ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఆలయానికి సంబంధించిన మరికొన్ని అపురూపమైన వివరాలు చంద్రగిరి కోట మ్యూజియంలో ప్రదర్శనకు ఉన్నాయి.

**ఆలయ చరిత్ర -- పతనం, పునరుజ్జీవనం**

ఆదికాలంలో ఈ దేవాలయాన్ని చంద్రగిరి రాజులు పరిరక్షించారు. అనంతరం ముస్లిం పాలకుల కాలంలో చంద్రగిరి సంస్థానంతో పాటు ఈ ఆలయానికి కూడా తీవ్ర నష్టం వాటిల్లినట్లు చరిత్ర చెబుతోంది. అయితే ఎంతటి కల్లోల పరిస్థితుల మధ్యనూ మూలవిరాట్‌కు ఎలాంటి హాని కలగకపోవడం విశేషం. చోళ, పల్లవ, గంగపల్లవ, బాణ, విజయనగర రాజుల కాలంలో ఈ ఆలయం ధూపదీప నైవేద్యాలతో కళకళలాడింది.1954లో ఆలయాన్ని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) స్వాధీనం చేసుకోవడంతో పూజలు పూర్తిగా నిలిచిపోయాయి. దశాబ్దాల పాటు ఆలయం నిర్లక్ష్యానికి గురైంది. గ్రామస్తుడు వున్నం గుణశేఖర నాయుడు చేసిన నిరంతర పోరాటం ఫలితంగా 2009లో తిరిగి గ్రామస్తులకు పూజలు నిర్వహించేందుకు అనుమతి లభించింది.

**ప్రపంచంలోనే అపూర్వమైన శివలింగం**





ఈ ఆలయ ప్రధాన ఆకర్షణ ఇక్కడి శివలింగమే. ఇది సాధారణ లింగరూపంలో కాకుండా మానవాకారంలో దర్శనమిచ్చే ‘మానుష లింగం’. సుమారు ఐదు నుంచి ఏడు అడుగుల ఎత్తు కలిగిన ఈ లింగం ముదురు కాఫీ రంగు రాతితో చెక్కబడింది. అపస్మార పురుషుని భుజాలపై నిలిచిన రుద్రుని రూపంలో, ఒక చేతిలో మృగాన్ని, మరో చేతిలో పాత్రను పట్టుకుని దర్శనమివ్వడం ఈ లింగ ప్రత్యేకత. యజ్ఞోపవీతం లేకపోవడం, ఋగ్వేద కాలానికి చెందిన వస్త్రధారణ ఉండటం దీన్ని అత్యంత ప్రాచీన శైవారాధనకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిపాయి.

చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం ఇది క్రీస్తుపూర్వం 1వ శతాబ్దానికి చెందిన శివలింగం. 1911లో గోపీనాథరావు అనే పురావస్తు శాస్త్రవేత్త ఏడాది పాటు పరిశోధించి ఈ లింగ విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేశారు.

**పురాణ గాథలు -- రహస్యాలు**

పురాణ కథనం ప్రకారం పరశురాముడు తన తండ్రి ఆజ్ఞతో తల్లి శిరశ్ఛేదం చేసిన అనంతరం పశ్చాత్తాపంతో ఇక్కడ శివలింగాన్ని పూజించాడని కథనం ఉంది. ఈ ప్రాంతానికి ‘గుడిపల్లం’ అనే పేరు రావడానికి కారణమైన యుద్ధ కథ, ప్రతి అరవై సంవత్సరాలకు ఒకసారి గర్భగుడిలో అకస్మాత్తుగా వరద నీరు ప్రవేశించే అద్భుతం, ఉత్తరాయణ--దక్షిణాయన కాలాల్లో సూర్యకిరణాలు నేరుగా శివలింగ నుదిటిపై పడటం వంటి ఘటనలు భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.

**శిల్పకళ, వాస్తు వైభవం**

గజపృష్ఠాకార గర్భగుడి, మహామండపం, ప్రాకార గోడలు, గోపుర ద్వారం---ఖశ్రీశ్రీ ఇవన్నీ పల్లవ, చోళ, బాణ రాజుల కాలపు వాస్తు శైలిని ప్రతిబింబిస్తాయి. ఆలయ గోడలపై చెక్కిన శాసనాలు అప్పటి రాజులు, దాతల వివరాలను తెలియజేస్తున్నాయి.

**వారసత్వ సంపదగా గుడిమల్లం**

తిరుపతికి సుమారు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం ప్రస్తుతం హెరిటేజ్ ప్రాజెక్టులో భాగమవుతోంది. అయితే వాణిజ్యీకరణ ముప్పు కూడా పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. శైవ సంప్రదాయం, శిల్పకళ, పురావస్తు అధ్యయనాలకు గుడిమల్లం పరశు రామేశ్వరాలయం అమూల్యమైన వారసత్వ క్షేత్రంగా నిలుస్తోంది.




## ‘పోలీస్ కంప్లైంట్’ నుంచి మెలోడియస్ సాంగ్ విడుదల

సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ మరియు వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘పోలీస్ కంప్లైంట్’. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి “ప్రేమ ఓ ప్రేమ” అనే బ్యూటిఫుల్ మెలోడియస్ సాంగ్‌ను సీనియర్ జర్నలిస్టు ప్రభు లాంచ్ చేశారు.

**యూత్‌ను ఆకట్టుకునే ‘ప్రేమ ఓ ప్రేమ’**

వరలక్ష్మి శరత్ కుమార్ -- నవీన్ చంద్ర జంటపై చిత్రీకరించిన ఈ ప్రేమ గీతం అన్విక ఆడియోస్ ద్వారా విడుదలైంది. ఈ పాటకు సుధాకర్ మారియో అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. “ఈ పాట యూత్‌కు బాగా నచ్చుతుందని, ట్రెండింగ్ హిట్ సాంగ్స్‌లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుందని” ధీమా వ్యక్తం చేశారు.

**52 మంది సీనియర్ నటులతో భారీ యాక్షన్ థ్రిల్లర్**

అవుట్ అండ్ అవుట్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సుమారు 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. ముఖ్యంగా వరలక్ష్మి శరత్ కుమార్, నవీన్ చంద్ర, రాగిణి ద్వివేదిల పాత్రలు వారి గత చిత్రాలకు భిన్నంగా, పవర్‌ఫుల్‌గా ఉంటాయని చిత్ర బృందం తెలిపింది. ఎస్.ఎన్. హరీష్ సినిమాటోగ్రఫీ, డ్రాగన్ ప్రకాష్--రవితేజ అందించిన ఫైట్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**త్వరలోనే ప్రేక్షకుల ముందుకు..**

యాక్షన్, కామెడీ, రొమాన్స్ మరియు హారర్ అంశాల కలయికతో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.

నటీనటులు: వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, పృథ్వి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ తదితరులు.



## ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్ధవంతంగా ఉంటుంది

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం ‘సరస్వతి’. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. ఇందులో వరలక్ష్మి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకి విచ్చేసిన స్వప్న దత్ గారికి నందిని గారికి సిమ్రన్ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. బాలయ్య గారికి నాని గారికి, అడివి శేష్ గారికి, ష్ సమంత గారికి, నయనతార గారికి, గోపి గారికి, బన్నీ వాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాలో పనిచేసిన టెక్నీషియన్స్, నటీనటులకు పేరుపేరునా కృతజ్ఞతలు. తమన్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మా నటీనటులు లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది .ప్రకాష్ రాజ్ గారు, ప్రియమణి గారు నా విజన్ ని మరో స్థాయికి తీసుకువెళ్లారు. తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్ధవంతంగా ఉంటుంది. మా సినిమాకి వెన్నుముకగా నిలిచిన ఈటీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు. పూజ చాలా కంట్రోల్ గా చేసింది. ఈ సినిమాతో మా నాన్నగారి ని గర్వపడేలా చేస్తానని నమ్ముతున్నాను. రాధిక గారి సపోర్ట్ ని మర్చిపోలేను. ఫ్యామిలీ అందరికీ థాంక్స్. మా ఆయన నిక్ సపోర్ట్ తోనే ఈ జర్నీ స్టార్ట్ అయ్యింది. ఆయన ప్రతి అడుగులో ఎంతగానో ప్రోత్సహించారు. హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ నిక్. ఈ సందర్భంగా ప్రవీణ్ కి థాంక్యూ చెప్పాలి. తన కారణంగా డైరెక్షన్ స్టార్ట్ చేశాను. స్త్రీలని గౌరవించడం మనందరి కర్తవ్యం. అలాంటి మంచి సందేశం ఉన్న సినిమా ఇది. సోషల్ మెసేజ్ తో పాటు ఎంగేజింగ్ గా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా నాకు చాలా గొప్ప ప్రేమ అభిమానాన్ని ఇచ్చారు.



## హృతిక్ వల్లే సినిమా వెనక్కి వెళ్లిందా?

‘హృతిక్ రోషన్’కి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును తీసుకువచ్చిన చిత్రాలలో క్రిష్ సిరీస్ ప్రథమ స్థానంలో ఉంటుంది. ఇప్పటివరకు ఈ సిరీస్ నుండి మొత్తం మూడు సినిమాలు వచ్చాయి. అందులో మొదటి రెండు అద్భుతమైన విజయాలను అందుకున్నాయి. మూడవ సినిమా భారీ విజయాన్ని అందుకోకపోయినా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. క్రిష్ 3 విడుదల అయిన తర్వాత నుండే హృతిక్ ‘క్రిష్ 4’పై చాలా కాన్సన్ట్రేషన్ పెట్టాడు అని, త్వరలోనే ఈ సినిమాను స్టార్ట్ చేస్తాడు అని అనేక సార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ సినిమాను మాత్రం మొదలు పెట్టలేదు. ఎట్టకేలకు కొన్ని రోజుల క్రితం ఈ సినిమా స్టార్ట్ కాబోతున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దానితో ఈసారైనా ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చాలామంది అనుకున్నారు. కానీ ప్రస్తుతానికి ఈ సినిమా పనులను పక్కనపెట్టి ఓ సౌత్ ప్రొడక్షన్ హౌస్లో సినిమా చేయడానికి ఈ నటుడు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కేజీఎఫ్, కాంతారా, సలార్ వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ బ్యానర్లో ఓ సినిమాకు ఈ హీరో కమిట్ అయినట్లు, క్రిష్ 4 సినిమాకు సంబంధించిన కథ ఇంకా ఫైనల్ కాలేదు అని, దానితో సౌత్ బ్యానర్లో ఓ సినిమా చేసి ఆ తర్వాత క్రిష్ 4ను స్టార్ట్ చేసే ఆలోచనలో హృతిక్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి ఈ బాలీవుడ్ నటుడు నెక్స్ట్ ఏ మూవీతో ప్రేక్షకులను పలకరిస్తారో చూడాలి. హృతిక్ కొంతకాలం క్రితమే వార్ 2 అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కూడా నటించాడు. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది.



## ఆ చెత్త వార్తల వెనుక పెద్ద కుట్రే ఉంది

సినిమా ఇండస్ట్రీలో దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న నటి అదితి రావు హైదరీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద జరుగుతున్న దాడిపై వినూత్నంగా స్పందించారు. కేవలం నటన మీద మాత్రమే దృష్టి పెట్టే అదితి, ఈసారి పరిశ్రమలోని టాక్సిక్ కల్చర్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీల గురించి వచ్చే వార్తల్లో చాలా వరకు డబ్బులు ఇచ్చి చేయించే దుష్ప్రచారం చేయాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో కావాలని ఒక ఎజెండాతో తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అవి చూసినప్పుడు తనకు చాలా ఆశ్చర్యంగా ఉంటుందని ఆమె చెప్పారు. ”నా గురించి కూడా కొన్నిసార్లు చెత్త వార్తలు వస్తుంటాయి. కానీ వాటి వెనుక ఏదో ఒక ఉద్దేశం ఉంటుందని నాకు తెలుసు, అందుకే వాటిని లైట్ తీసుకుంటాను. నన్ను తొక్కేయాలని చూసినా పట్టించుకోలేదు” అని ఆమె పేర్కొన్నారు. ఒకప్పుడు హీరో హీరోయిన్లు అంటే ప్రేక్షకులకు ఒక రకమైన ఆసక్తి, రహస్యం ఉండేవి. కానీ ఇప్పుడు డిజిటల్ విప్లవం వల్ల నటుల గురించి ప్రతి చిన్న విషయం బయట ఉండటంతో వారి చుట్టూ ఉండే ఆ మిస్టరీ మాయమైపోయిందని అదితి అభిప్రాయపడ్డారు. అతిగా సమాచారం అందుబాటులో ఉండటం కూడా ఒక భారం లాంటిదేనని ఆమె అన్నారు.

విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ఎలా ఉండాలో అదితి తన తల్లి దగ్గర నేర్చుకున్నట్లు తెలిపింది “ఎవరైనా మన గురించి చెడుగా మాట్లాడుతున్నారంటే, ఆ సమస్య వారి వ్యక్తిత్వంలోనే ఉంది అని నా తల్లి ఎప్పుడూ చెబుతుంటారు. ఆ ఆలోచనే నన్ను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుంది” అని అదితి తన మనసులోని మాటను పంచుకున్నారు.